పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 144 | సోమవారం 9-3-2026 | పేజీలు 12 | వెల 5/-

# మూడోసారి టీ20 ఛాంపియన్‌గా భారత్



## శాంసన్, బుమ్రా దెబ్బకు కుదేలైన న్యూజిలాండ్..

**అహ్మదాబాద్, మార్చి 8 మీడియా టుడే**
డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు చరిత్ర సృష్టించింది. స్వదేశంలో సంపూర్ణ ఆధిపత్యంతో రికార్డు స్థాయిలో మూడోసారి టీ20 ప్రపంచకప్‌ను కొల్లగొట్టింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో అసలైన ఆటతో న్యూజిలాండ్‌ను చిత్తుగా ఓడించింది టీమిండియా. ఓపెనర్లు సంజూ శాంసన్(89), అభిషేక్ శర్మ(52), ఇషాన్ కిషన్(54)ల మెరుపులతో ప్రత్యర్థిని సగం దెబ్బతీసిన సూర్యకుమార్ యాదవ్ సేన.. బుమ్రా(4-15), అక్షర్ పటేల్(3-27) సంచలన బౌలింగ్‌తో పడగొట్టింది. పరుగు విజయంతో పొట్టి కప్‌లో మరే ఆతిథ్య జట్టుకు సాధ్యపడని విధంగా ప్రపంచకప్‌ను పట్టేసింది. ఈ విక్టరీతో కివీస్ ఫోబియాను.. నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్ భయాన్ని భారత్ అధిగమించింది. స్వదేశంలో టీ20 ప్రపంచకప్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టిన భారత్ ఛాంపియన్‌గా మురిసిపోయింది.

లీగ్ దశను అజేయంగా ముగించి.. సూపర్ 8 తొలి మ్యాచ్‌లోనే దక్షిణాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఓడిన టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. సంజూ శాంసన్(89) మెరుపులతో సెమీస్‌లో ఇంగ్లండ్‌ను చిత్తు చేసిన సూర్యకుమార్ యాదవ్ సేన ఫైనల్లోనూ పంజా విసిరింది. 255 పరుగులతో న్యూజిలాండ్‌ను భయపెట్టిన భారత జట్టు.. బౌలింగ్‌లోనూ ఇరగదీసింది. బుమ్రా(4-15), అక్షర్ పటేల్() విజృంభణతో ఆరంభం నుంచి వికెట్లు కోల్పోయిన కివీస్ ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. అభిషేక్ శర్మ ఓవర్లో చివరి వికెట్‌గా వెనుదిరగగా.. టీమిండియా మూడోసారి టీ20 ఛాంపియన్‌గా నిలిచింది. ప్రపంచకప్ ఫైనల్లో భారత్ నిర్దేశించిన రికార్డు ఛేదనలోన్యూజిలాండ్ తడబమడింది. పవర్ ప్లేలోనే బంతి అందుకున్న అక్షర్ పటేల్(2-18) తొ ఓవర్లోనే డేంజరస్ ఫిన్ అలెన్(9)ను ఔట్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాతి ఓవర్లో.. సిక్సర్ బాదిన గ్లెన్ ఫిలిప్స్(5)ను క్లీన్‌బౌల్డ్ చేసి కివీస్‌కు మరో షాకిచ్చాడీ ఆల్‌రౌండర్. అంతకుముందు ఓవర్లో బుమ్రా ఫైనల్ లెగ్ దిశలో బంతిని గాల్లోకి లేపిన రచిన్ రవీంద్ర(1)ను ఇషాన్ డైవింగ్ క్యాచ్‌తో పెవిలియన్ పంపాడు. పవర్ ప్లేలోనే మూడు బిగ్ వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్‌ను ఓపెనర్ టిమ్ సీఫర్ట్(52), మార్క్ చాప్‌మన్(3)లు ఆదుకోవాలనుకున్నా సాధ్యపడలే. వరుణ్ చక్రవర్తి ఓవర్లో సీఫర్ట్‌ను ఇషాన్ బౌండరీ క్యాచ్‌తో డగౌట్ చేర్చగా.. పాండ్యా ఓవర్లో బంతిని వికెట్ల మీదకు ఆడుకున్న చాప్‌మన్ వెనుదిరిగాడు. అంతే.. 72కే సగం వికెట్లు పడడంతో కివీస్ ఓటమి అంచున నిలిచింది. ఆ దశలో కెప్టెన్ మిచెల్ శాంట్నర్(43), డారిల్ మిచెల్(17 ) పరుగుల అంతరం తగ్గించేందుకు పోరాడారు. జేమ్స్ నీషమ్(8)ను స్లో యార్కర్‌తో బుమ్రా బౌల్డ్ చేశాడు. ఆ తర్వాతి బంతికే మ్యాట్ హెన్రీ(0)ని బౌల్డ్ చేసి హ్యాట్రిక్‌పై నిలిచాడు. కానీ.. ఫెర్గూసన్ సింగిల్ తీశాడు. కాసేపటికే అభిషేక్ ఓవర్లో జాకబ్ డఫ్ఫీ చివరి వికెట్‌గా వెనుదిరగడంతో 96 పరుగుల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసింది.

# కాలేజీ అమ్మాయిలకు ఉచిత ఈవీ స్కూటీలు

## ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట.. ఆర్థికంగా శక్తిమంతులను చేస్తున్నాం

- హైదరాబాద్ కాలుష్య రహిత నగరం కావాలి
- మూసీ ప్రక్షాళనను అడ్డుకోవద్దు
- 13న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం
- జర్నలిస్టులకు ఫ్యూచర్‌సిటీలో మోడల్ కాలనీ
- ఇళ్ల స్థలాలపై త్వరలోనే తీపి కబురు చెబుతాం
- ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టుల మధ్య తేడా లేకుండా
- అందరికీ న్యాయం చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం




**హైదరాబాద్, మార్చి 8 మీడియా టుడే**
కాలేజీ విద్యార్థినులకు త్వరలో ఉచితంగా ఎలక్ట్రిక్ (ఈవీ) స్కూటీలు అందించబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆ వాహనాలకు జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. నగరంలో కాలుష్యాన్ని వెదజల్లుతున్న 2500 ఆర్టీసీ డీజిల్ బస్సులను డిసెంబరులోపు జిల్లాలకు తరలించి, వాటి స్థానంలో పూర్తి స్థాయిలో ఈవీ బస్సులను ప్రవేశపెడతామన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులను సన్మానించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఏటా మహిళా దినోత్సవం నాడు కేవలం శుభాకాంక్షలు చెప్పడమే కాకుండా.. వేలాది మంది ఆడబిడ్డలను పిలిచి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నామని తెలిపారు. "200 బిలియన్ డాలర్ల ఎకానమీగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 8 ఏళ్లలో ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడం కోసం పనిచేస్తున్నాం. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసి అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానించాం. కోటి 30 లక్షల జనాభా ఉన్న క్యూర్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్‌గా మారుస్తాం. సౌత్ కొరియా, న్యూయార్క్, టోక్యోతో హైదరాబాద్ పోటీపడేలా ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయాణంలో మహిళలే రాష్ట్రానికి వెన్నెముక" అని సీఎం అన్నారు. దేశంలో రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్, ముఖ్యమంత్రులు, పార్టీ అధ్యక్షులుగా మహిళలకు అన్ని అత్యున్నత పదవులు ఇచ్చింది కాంగ్రె స్సేనని సీఎం రేవంత్ అన్నారు. ఉక్కు మహిళ సోనియాగాంధీ స్ఫూర్తితోనే తెలంగాణ ఏర్పడిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో కలెక్టర్లు, ఎస్పీలుగా ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళా అధికారులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ముఖ్యమైన శాఖలకు మహిళలు బాధ్యత వహిస్తున్నారని, హైదరాబాద్ లాంటి కీలక జిల్లాకు కలెక్టర్‌గా మహిళ ఉన్నారని తెలిపారు. ఎస్ఐబీలో పనిచేస్తున్న ఒక మహిళా అధికారి చొరవతో 700 మంది మావోయిస్టులు లొంగిపోవడం మహిళల కార్యదీక్షకు నిదర్శనమని కొనియాడారు. మహిళలను తాము కేవలం లబ్ధిదారులుగా చూడటం లేదని, వారిని ఆర్థికంగా శక్తివంతులను చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా.. 1000 బస్సులకు మహిళలను యజమానులను చేసి కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేశామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల యజమానులుగా మారుస్తున్నామని వెల్లడించారు. 'దేశ రాజధాని ఢిల్లీ.. వాయు కాలుష్యం వల్ల ఇబ్బంది పడుతోంది. ముంబై కూడా అనేక సమస్యలతో ఇబ్బంది పడుతోంది. చెన్నైలో వరదల సమస్య ఉంది. దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హైదరాబాద్‌ను తీర్చిదిద్దారు.

# రాష్ట్రపతిని అవమానించింది మీరే

- ఆమె నిల్చుంటే మీరు కుర్చీలో కూర్చొన్నారు..
- అద్వాణీకి భారతరత్న ప్రదానం నాడు జరిగింది ఇదే
- ప్రధాని మోదీపై మమత ఘాటు విమర్శలు



**కోల్‌కతా, మార్చి 8: మీడియా టుడే**
పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా తలెత్తిన ప్రొటోకాల్ ఉల్లంఘన రాజకీయ వివాదానికి దారి తీసింది. దీనిపై ప్రధాని మోదీ ఆదివారం మరోసారి తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రపతికి తగిన రీతిలో స్వాగతం పలకకుండా అవమానించిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సహా పలువురు నేతలు మమత సర్కారును తప్పుపట్టారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా ఇందుకు ఘాటుగా సమాధానం ఇచ్చారు. రాష్ట్రపతిని అవమానిస్తోంది బీజేపీయేనని, తాము కాదని చెప్పారు. ఓటర్ల తొలగింపు సమస్యపై కోల్‌కతాలో రెండో రోజు ఆదివారం ధర్నాలో పాల్గొన్న మమత ఈ అంశంపై మాట్లాడారు. ద్రౌపది ముర్మును ప్రధాని మోదీ తగిన రీతిలో గౌరవించడం లేదని ఆరోపిస్తూ పాత ఫొటోను పెద్దదిగా చేసి సాక్ష్యంగా చూపారు. 2024 మార్చిలో బీజేపీ వ్యవస్థాపక నేత అద్వాణీకి భారత రత్న పురస్కారాన్ని బహూకరించిన సందర్భంగా తీసిన ఫొటోను చూపించారు. ఆ ఫొటోలో ఆద్వాణీ, ప్రధాని మోదీ కుర్చీల్లో కూర్చొని ఉండగా, రాష్ట్రపతి మాత్రం నిల్చొని ఉన్నారు. "ఈ ఫొటో మీ కోసం. ప్రత్యేకంగా ప్రధాని కోసం. మీరు గిరిజన నాయకురాలిని, రాష్ట్రపతిని ఎప్పుడూ గౌరవించలేదు. రాష్ట్రపతి నిల్చొని ఉంటే ప్రధాని కూర్చొని ఉన్నారు. మేం గౌరవిస్తాం. వారు గౌరవించరని చెప్పడానికే ఈ ఫొటో చూపిస్తున్నా" అని అన్నారు. రాష్ట్రపతిని కించపరిచే సంస్కృతి బీజేపీదే తప్ప తమది కాదని అన్నారు. రాజకీయ అవసరాల కోసం బీజేపీ దేశంలోని అత్యున్నత స్థానమైన రాష్ట్రపతిని అగౌరవించిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎక్కడా ప్రొటోకాల్ ఉల్లంఘన జరగలేదని మమత అన్నారు. ఏవైనా లోపాలు ఉంటే అందుకు కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రయివేటు సంస్థ, స్థలం ఇచ్చిన ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి ఆ ప్రయివేటు నిర్వాహకులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి వివరాలు ఇవ్వలేదని స్పష్టంచేశారు. సమావేశ స్థలాన్ని తాము ఎంపిక చేయలేదని, వారే చూసుకున్నారని చెప్పారు. బగ్డోగ్రా విమానాశ్రయంలో రాష్ట్రపతికి సిలిగుడి మేయర్ గౌతమ్ దేబ్ ప్రొటోకాల్ ప్రకారం స్వాగతం పలికారని చెప్పారు.

# నేనక్కడే ఉన్నా.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు..!

## మహిళా దినోత్సవంలో పట్నం సునీతారెడ్డి వ్యాఖ్య



**కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 8 మీడియా టుడే**
"నేను 2006లో జడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి నాకంటే తక్కువ పదవిలోనే ఉండేవారు. ఆ తర్వాత ఆయన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ పదవులను అందుకుంటూ.. తాజాగా రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. కానీ, నేను మాత్రం ఎక్కడ మొదలుపెట్టానో అక్కడే(జడ్పీ చైర్మన్ స్థాయిలోనే) ఆగిపోయాను" అని కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీతా రెడ్డి పేర్కొన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో ఆదివారం కాంగ్రెస్ నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆమె చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే చర్చకు దారితీశాయి. గత ఎన్నికల్లో తనకు పట్టున్న చేవెళ్ల ఎంపీ టికెట్ అడిగితే కాదని.. మల్కాజిగిరి నుంచి పోటీ చేయించారని, దానివల్లే తాను ఓడిపోయానని సునీతా రెడ్డి ఆరోపించారు.

# ఏ కుటుంబంలో పుట్టినా.. మహిళలపై వివక్షే..


## 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంతో సీఎం ఆడబిడ్డలను అవమానించారు: కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, మార్చి 8 మీడియా టుడే**
ఏ కుటుంబంలో పుట్టినా.. మహిళలపై చాలా సందర్భాల్లో వివక్ష కొనసాగుతూనే ఉందని.. తండ్రి, అన్న, భర్త వంటి వారు కూడా వారిని తక్కువ చేసి చూస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆమె ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో మహిళలతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాగృతి ఆధ్వర్యంలో రూపొందించిన 'గివ్ హర్ ్ల్రస్పస్' పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. సమాజంలోని పురుషాధిక్యతను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించాల్సిన అవసరం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన 'స్టాండ్ విత్ హర్' అనే కార్యక్రమాన్ని కవిత తీవ్రంగా ఖండించారు. మహిళల పక్కన పురుషులు ఉంటేనే ఆడవాళ్లకు భద్రత ఉంటుందన్నట్లుగా కార్యక్రమం ఉందని, ఇది ఆడబిడ్డలను అవమానించడమేనని ఆమె మండిపడ్డారు. మహిళలను, చిన్న పిల్లలను రక్షించడం ఈ ప్రభుత్వానికి చేతకాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలపై నేరాలు పెరిగాయని, శాంతిభద్రతల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమమైందని ఆరోపించారు. మహిళలకు కేరళ తరహాలో ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. సీఎం 99రోజుల ప్రణాళిక అంటున్నారని, కాంగ్రెస్ మొదట మోసం చేసింది మహిళలనేనని విమర్శించారు. ఎన్నికలప్పుడు మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రభుత్వపు 99మోసాలను ఎండగడుతూ జాగృతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

# సింగరేణిలో రేవంత్ సర్కార్ లూటీ గుట్టు రట్టు!

## ఎస్సార్పీ ఓసీ-2 టెండరుతో బాగోతం బయటకు: హరీశ్



**హైదరాబాద్, మార్చి 8 మీడియా టుడే**
సింగరేణి టెండర్లలో దోపిడీకి 'సైట్ విజిట్ సర్టిఫికెట్' ముసుగులో కాంట్రాక్టర్ల రింగ్ ఏర్పాటు చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ చేసిన లూటీ ప్రయత్నం గుట్టు రట్టయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఓ ఫైనాన్షియల్ బిడ్‌ను దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడుసార్లు ఎందుకు వాయిదా వేశారని తాము నిలదీయడంతో.. శ్రీరాంపూర్ ఓసీ-2 టెండర్ ఫైనాన్షియల్ బిడ్ల అసలు బాగోతం బయటపడిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ డిమాండ్‌కు తలొగ్గి ఎట్టకేలకు సిండికేట్ ప్రమేయం లేకుండా పారదర్శకంగా బిడ్లు తెరిచేసరికి.. ఈ టెండర్ ఏకంగా మైనస్ 12 శాతానికి పూర్తయిందన్నారు. కొత్త నిబంధనలు తెచ్చాక సింగరేణిలో నమోదైన తొలి నెగెటివ్ బిడ్ ఇదేనని, సీఎం బావమరిది సృజన్‌రెడ్డి సిండికేట్‌ను బద్దలు కొడితే అసలైన పోటీ ఎలా ఉంటుందో, ధరలు ఎలా దిగివస్తాయో ఈ ఒక్క టెండర్ నిరూపించిందని అన్నారు. ఆన్‌లైన్ టెండర్ల పారదర్శకతను దెబ్బతీయడానికి సీఎం బావమరిది సృజన్‌రెడ్డి నేతృత్వంలో కావాలని 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధన తెచ్చారని, దీంతో టెండర్ వేయకముందే ఎవరెవరు టెండర్ వేస్తున్నారో ముందుగానే తెలుసుకు న్నారన్నారు.

# గీతాంజలి పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## ఆటల పోటీల్లో మాతృమూర్తుల ఉత్సాహం




**వరంగల్ జిల్లా బ్యూరో మార్చి 08,మీడియా టుడే.**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణానికి చెందిన గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల మాతృమూర్తుల కోసం ప్రత్యేకంగా ఆటల పోటీలు ఏర్పాటు చేయగా, పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లులు పాల్గొని ఉత్సాహంగా పోటీలు ఆడారు. మగవారికి ఏమాత్రం తీసిపోకుండా చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు మనిషికి శారీరక దృఢత్వాన్ని అందిస్తాయని, మహిళలు శారీరకంగా దృఢంగా ఉంటే కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. తాను నేటికీ ఆరోగ్యంగా ఉండటానికి ఆటలే ప్రధాన కారణమని తెలిపారు. మహిళలు కూడా క్రీడల్లో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం కలిగితే కుటుంబం ఉన్నత స్థాయికి ఎదుగుతుందని చెప్పారు. చిన్ననాట మనకు మొదటి బ్యాంకులు మన అమ్మలేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ మాట్లాడుతూ స్త్రీ అబల కాదని, ఆదిపరాశక్తి అని తెలిపారు. సమాజంలో ఎన్నో గొప్ప విజయాలు సాధించిన స్త్రీలను స్ఫూర్తిగా తీసుకుని గీతాంజలి పాఠశాల మాతృమూర్తులు ఆటలలో చూపిన సమయస్ఫూర్తి, స్నేహభావం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి తల్లి తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి పాఠశాల మహిళా ఉపాధ్యాయ బృందం కూడా చురుకుగా పాల్గొని విద్యార్థుల తల్లులను ఉత్సాహపరిచారు. కార్యక్రమానికి విచ్చేసిన మాతృమూర్తులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ తమను ప్రోత్సహిస్తున్న గీతాంజలి పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల గౌరవమే సమాజ అభివృద్ధి

## ఖానాపురంలో ఘనంగా మహిళా దినోత్సవం

**వరంగల్ జిల్లా బ్యూరో 08,మీడియా టుడే.**
ఖానాపురం మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ మహిళ వార్డు సభ్యులు, మహిళ పారిశుధ్య కార్మికులు, పాలకవర్గ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఆధార స్తంభాలుగా నిలుస్తున్నారని అన్నారు. తల్లి, ఉపాధ్యాయురాలు, వైద్యురాలు, నాయకురాలు, శాస్త్రవేత్తగా అనేక రంగాల్లో మహిళలు విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. "ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం చదువుకుంటుంది" అనే నానుడి నిజమని, అందుకే మహిళా శక్తిని గౌరవించడం ప్రతి సమాజం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో మహిళను శక్తి స్వరూపిణిగా భావిస్తారని, తల్లి ప్రేమ, త్యాగం, సేవాభావం సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి అని అన్నారు. మహిళలను గౌరవించే సంప్రదాయం మన సంస్కృతిలో గొప్పదని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, మహిళల గౌరవం, సమానత్వం మరియు హక్కులను ప్రపంచానికి గుర్తు చేసే ముఖ్యమైన రోజు అని అన్నారు. ప్రతి కుటుంబం మరియు సమాజం మహిళలను గౌరవించి, వారి ప్రతిభను ప్రోత్సహిస్తేనే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని



ఆయన తెలిపారు. మహిళలను గౌరవించే సమాజమే సుస్థిరమైన సమాజమని, అందువల్ల మహిళల సేవలను గుర్తించి వారి గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారుఅలాగే ప్రపంచంలో గొప్ప విజయాలు సాధించిన మహిళలను ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధి కోసం మహిళా వార్డు సభ్యులు కంకణబద్ధులై పనిచేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు కందుల రమాదేవి, కామిశెట్టి లక్ష్మి, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమురమ్మ, అరిఫా, గుండ్లపెల్లి మంజుల, గుండ్లపెల్లి విజయ్, చలిగంటి మల్లికార్జున్, ఎండి అజహార్, సీనియర్ అసిస్టెంట్ పేర్ల రాములు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్

**మీరు అబలలు కాదు.. సకల శక్తులు కలిగిన సబలలు: ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపిఎస్**

**"సిబ్బంది సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత"- జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్**

**మహిళా పోలీసుల సంక్షేమమే ధ్యేయంగా 106 మంది మహిళా సిబ్బందికి అత్యాధునిక వైద్య పరీక్షలు - ఉచిత మందుల పంపిణీ.**



**మీడియా టుడే, కామారెడ్డి, మార్చి 8:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలోని మహిళా అధికారులు, మహిళా సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర ఐపిఎస్ ప్రత్యేక సంకల్పంతో ఆదివారం రోజు భారీ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. మహిళా శక్తిని గౌరవిస్తూ, విధి నిర్వహణలో నిరంతరం శ్రమించే వారికి నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రి మరియు శ్రీ మెడికేర్ ఆసుపత్రి నిపుణులైన డాక్టర్ల సహకారంతో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో సుమారు 106 మంది మహిళా సిబ్బందికి అత్యాధునిక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ కె. నరసింహ రెడ్డి మాట్లాడుతూ, మహిళా పోలీసు సిబ్బందికి ఉండే అదనపు బాధ్యతలను గుర్తుచేశారు. "మీరు ఒకవైపు కఠినమైన పోలీసు విధులు నిర్వహిస్తూనే, మరోవైపు కుటుంబ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మీలోని ఈ బహుముఖ ప్రజ్ఞ సమాజానికి ఆదర్శం. అయితే, అందరి సంక్షేమం కోసం పాటుపడే క్రమంలో మీ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు. మీ చిరునవ్వు, మీ దృఢత్వం జిల్లా పోలీసు శాఖకు అసలైన బలం" అని వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి మాట్లాడుతూ మహిళా పోలీసులలో కొత్త ఉత్తేజాన్ని నింపారు. "మహిళలు అబలలు కాదు, సకల శక్తులు కలిగిన సబలలని, ఈ ఖాకీ యూనిఫామ్ ధరించిన ప్రతి మహిళా అధికారి సమాజానికి ఒక ధైర్యమని" ఆమె కొనియాడారు. విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమిస్తూనే ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, తనకు ఏ కష్టం వచ్చినా ఒక పై అధికారిలా మాత్రమే కాకుండా, ఒక తోడబుట్టిన అక్కలా ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఏఎస్పీ ఇచ్చిన భరోసా మహిళా పోలీసులలో కొండంత ధైర్యాన్ని నింపింది. ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళా శక్తికి ఆకాశమే హద్దు అని ఆమె పిలుపునిచ్చారు. సిబ్బంది సంక్షేమం కోరి ఈ బృహత్తర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ, ఏఎస్పి మరియు సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో నిపుణులైన కార్డియాలజిస్ట్, గైనకాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్ మరియు నేత్ర వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించారు. బి.పి, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ (ఇ సి జి), 2డి ఎకో, బి.ఎం.డి (బి ఎం డి) మరియు డిజిటల్ ఎక్సరే వంటి కీలక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకరించిన డా. సంతోష్ (ఆర్ ఎం ఓ), డా. దినకర్ కార్డియాలజిస్ట్, డా. సురేఖ, డా. విజ్ఞ, డా. శుభ, డా. అంచల్ మరియు నేత్ర వైద్య సహాయకులు హరికృష్ణలను జిల్లా కామారెడ్డి అదనపు ఎస్పి నరసింహ రెడ్డి, ఏఎస్పీ బి చైతన్య రెడ్డి లు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నర్సింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపిఎస్, కామారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ నరహరి, జిల్లాలోని మహిళా అధికారులు, మహిళా సిబ్బంది, ఆర్.ఎస్.ఐ లు మరియు డి.పి.ఓ మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 08,మీడియా టుడే.**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ అధికారి మాట్లాడుతూ మహిళలు సమాజంలోని ప్రతి రంగంలోనూ ప్రతిభ కనబరుస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో పని చేస్తూ ప్రజలకు




సేవలందిస్తున్నారని అభినందించారు. మహిళల సేవలను గుర్తిస్తూ పోలీస్ స్టేషన్‌లో చిన్న సమావేశం ఏర్పాటు చేసి మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు. మహిళలు కుటుంబం, సమాజం అభివృద్ధికి ప్రధాన ఆధారస్తంభాలని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు



**( మీడియా టుడే గరిడేపల్లి)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ( సిఐటియు అనుబంధం) గరిడేపల్లి మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు మహిళా కార్మికులనీ ఉద్దేశించి వారుమాట్లాడుతూ.ప్రపంచ మహిళా లోకంగర్జించిన రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. స్వతంత్ర పోరాటంలో కత్తి పట్టిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి. అలాగేసరోజినీ నాయుడు .భారత ప్రధాని (మాజీ ) ఇందిరా గాంధీసంఘ సేవకురాలు మదర్ తెరిసా. ఐలమ్మ. మల్లుస్వరాజ్యం అనేకమంది మహిళామణులు ఈ దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారుభవన నిర్మాణ మహిళ కార్మికులసమాన పనికి సమాన వేతనం కల్పించాలని. మగవారితో సమానంగాఆడవారికి సమాన వేతనం కల్పించాలని. తక్కువ చేసి మాట్లాడవద్దని. మహిళలు అన్ని రంగాలలో సమానంగా చూడాలని. భవన నిర్మాణఆడ మహిళా కార్మికులకు అడ్డాల వద్ద షెడ్లువేయించి మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని. ఆడ మహిళ కార్మికులకు సామాజిక ఆసమానతలు రూపుమాపాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ మహిళా కార్మికులువీరమ్మ. నీలిమ. బి. శాంతి.వీర కుమారి. పుష్ప. బి శాంతి. ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అక్షిత లాప్రోస్కోపిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## ప్రారంభించిన సర్పంచ్ కటికం వేణు

**( మీడియా టుడే గరిడేపల్లి )**




గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మిర్యాల గూడలోని శ్రీ అక్షిత లాప్రోస్కోపిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కటికం వేణు జ్యోతి ప్రజ్వలనచేసి ఘనంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా సర్పంచ్ కటికం వేణు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, ఉచితంగా వైద్య పరీక్షలు మరియు మందులు పంపిణీ చేస్తున్న శ్రీ అక్షిత హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గోపీనాథ్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ అక్షిత రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, జనరల్ సర్జరీ మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన సలహాలను రోగులకు అందించారు.మార్కెటింగ్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో శిబిరానికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. సుమారు 100 మందికి పైగా గ్రామస్తులకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కటికం ఆషా రమేష్ గ్రామ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, ప్రాక్టీషనర్స్ మంగ సతీష్, మల్లికటి శ్రీనివాస్, నరసింహస్వామి, ప్రేమ్ హాస్పిటల్ సిబ్బంది కందుల ప్రవీణ్, నాగరాజు, అరుణ కుమారి, వేణు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తమ గ్రామంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# అధికారిక స్పష్టీకరణ




మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్, గాంధీ సరోవర్ కు సంబంధించిన ఖర్చుల గురించి తెలంగాణ ప్రభుత్వ వివరణ:ప్రాజెక్ట్ కు సంబందించిన అంచనా ఖర్చు మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్ట్ నివేదిక ప్రకారం మొదటి దశలో అంచనా వేసిన ఖర్చు మొత్తం ప్రాజెక్ట్ విలువ : ?5,812.4 కోట్లుప్రాజెక్ట్ మొదటి దశ లో విభాగాలు:? జోన్ 1 (హిమాయత్ సాగర్ ? గాంధీ సరోవర్): ?1,684 కోట్లు జోన్ 2 (ఉస్మాన్ సాగర్ ? గాంధీ సరోవర్): ?1,992 కోట్లు?? పన్నులు ఉ ఇతర నిబంధనలు: ?1,596 కోట్లుప్రాజెక్టులో భాగంగా ఉన్న గాంధీ సరోవర్ అంశాలు: గాంధీ విగ్రహం : ?73.8 కోట్లు విగ్రహ పీఠం : ?22.6 కోట్లు మ్యూజియం, విగ్రహ భవనం: ?220 కోట్లు విద్యుత్, మెకానికల్ పనులు: ?79 కోట్లు అంశాలన్నీ కూడా మొత్తం నదీ తీర అభివృద్ధి ప్రణాళికలో భాగంమూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్ మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్ ఈ కింది అంశాలపై దృష్టి సారిస్తోంది: నదీ పర్యావరణ పునరుద్ధరణ? మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం?? వరద నిర్వహణ, డ్రైనేజీ మెరుగుదల?? నదీ తీరంలో బహిరంగ ప్రదేశాలు, సైక్లింగ్ ట్రాక్‌లు వంతెనలు, రిటైనింగ్ వాల్స్, ట్రంక్ సివరేజ్ లైన్ల వంటి అర్బన్ మౌలిక సదుపాయాలు ప్రాజెక్టును అత్యంత పారదర్శక విలువలతో, ఒక ప్రణాళికా బద్ధంగా, వివిధ దశల వారీగా పూర్తి చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి గాంధీ సరోవర్ అనేది మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమంలో ఒక భాగం మాత్రమే. ఇందులో గాంధీ విగ్రహానికి సంబంధించి అంచనా వేసిన ఖర్చు ?73.8 కోట్లు.మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు సంబంధించి సరైన సమాచారం కోసం అధికారిక ప్రాజెక్ట్ పత్రాలను లేదా ప్రభుత్వ ప్రకటనలను మాత్రమే అధికారిక సమాచారంగా భావించాలి.తప్పుడు సమాచారాన్ని, ఫేక్ న్యూస్ ను, ఉద్దేశ్య పూర్వకంగా చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దు.

మీడియా టుడే
సోమవారం,మార్చి 9, 2026

# నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

**మహిళా దినోత్సవం సందర్భంగా సిబ్బందికి సన్మానం**



**వరంగల్ జిల్లా బ్యూరో మార్చి 08, మీడియా టుడే.**

తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాలతో వరంగల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ (న్యూఎ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను 14 సంవత్సరాల పైబడిన మరియు 15 సంవత్సరాల లోపు వయస్సు గల కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు అందజేస్తామని తెలిపారు. ఈ టీకా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఆడపిల్ల ఈ వ్యాక్సినేషన్ తప్పనిసరిగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని సూచించారు. వరంగల్ జిల్లాలో మొత్తం 9,824 మంది బాలికలు ఈ టీకాకు అర్హులని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సీకేఎం ఆసుపత్రి, ఎంజీఎం ఆసుపత్రి వరంగల్, వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తదుపరి దశల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా ఈ టీకా సేవలను రొటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా అందించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు వైద్య ఆరోగ్య శాఖ అందిస్తున్న అవగాహన కార్యక్రమాలను వినియోగించుకొని వ్యాధి నిరోధక టీకాలు స్వచ్ఛందంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సేవలందిస్తున్న సుమారు 33 మంది మహిళా సిబ్బందిని శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. స్త్రీలు మానవ జాతి మనుగడ మరియు అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారిని గౌరవించడం సమాజాన్ని గౌరవించినట్లేనని అధికారులు పేర్కొన్నారు. జిల్లా డిప్యూటీ ఇమ్యూనైజేషన్ మరియు హెచ్‌పీవీ వ్యాక్సిన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ఈరోజు 20 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందజేసినట్లు తెలిపారు.

## ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి

**జిల్లా కలెక్టర్ హాస్పిటల్ సిబ్బందిపై సీరియస్**

**99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : వారం రోజుల వ్యవధిలో ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని పారిశుద్ధ్య నిర్వహణను 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఆస్పత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ కేంద్ర భవనం నిర్మాణ పనులను, పార్కింగ్ స్థలం, ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆర్ఎంఓ లు ఆసుపత్రి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సిబ్బంది హాజరు నుంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశం వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వద్ద పార్కింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఒక ఏజెన్సీ గుర్తించి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో పనికి రాని పాత ఫర్నిచర్, ఎక్విప్మెంట్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ కూడా చెత్త ఉండటానికి ఆస్కారం ఉండవద్దని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి నిబంధనల ప్రకారం 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నప్పటికి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా ఆసుపత్రిలో స్పష్టమైన మార్పు కనిపించాలని, పారిశుధ్య సిబ్బందికి సరిగ్గా డ్యూటీ కేటాయిస్తూ ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఆవరణలో నిర్మించనున్న రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా నాణ్యతతో చేపట్టాలని, ఆసుపత్రిలో అవసరమైన టాయిలెట్స్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పారిశుద్ధ్య స్టాఫ్ నియమించి వేగంగా ఆసుపత్రి, పరిసరాలు క్లీన్ చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా.రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# కేంద్రం నగర్వన్ కింద విడుదల చేసిన 1.4కోట్లు ఏం అయ్యాయి

**యావర్ రోడ్ విస్తరణ కోసం ఎందుకు కృషి చేయడం లేదు - మంత్రుల వద్దకు వెళ్ళి పోటీలు దిగి వస్తున్నావు**

**ఎం ఎల్ ఎ. నువ్వు మహిళ లను రాజకీయంగా ఇబ్బందులకు గురి చేస్తున్నావు**

**మహిళ లను తొక్కేస్తే అంటే కుదరదు.. చేసుకో.. నేను ధైర్యంగా ఎదుర్కొంటా**

**నీ స్వలాభం కోసం కాంట్రాక్ట్ పనులు చేసుకుంటూ అభివృద్ధి మంత్రం జపిస్తున్నావు**



**జగిత్యాల మీడియా టుడే- మార్చు 8**

జగిత్యాల పట్టణం లోని స్థానిక కమల నిలయం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు...ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు .మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమే ఆక్షించారు..కానీ రాజకీయాలలో మహిళలను అన్గదొక్కే ఆలోచనలు జగిత్యాల లోజరుగుతున్నాయి..స్థానిక ఏం ఎల్ ఎ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కి సహకరించతేలేదు.అని అన్నారు.. నియోజక వర్గ పరిధి లో గల రోల్లవాగు ప్రాజెక్ట్ సంబంధిత లేఖ పోర్టల్ లో రాష్ట్ర ప్రభుత్వం పెట్టలేదు.ప్రధాని మోడీని చాయ్ అమ్ముకున్నాడు, చదువుకోలేదు అని ఎం ఎల్ ఎ విమర్శించడం ఏమిటీ..?మోడీ పేరు ఉచ్చరించే అర్హత అసలు ఎమ్మెల్యే కు ఉందా...?.. నగర్వన్ పథకం లో భాగంగా పట్టణ అర్బన్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కొరకు మొదటి విడత 1.4 కోట్లు కింద విడుదల అయ్యాయి దానికి సంబంధిత ఖర్చు వివరాలు కేంద్రప్రభుత్వం కు సమర్పించలేక పోవడం వల్ల 60లక్షలు విడుదల చేయలేదు.. 1.4కోట్ల నిధులు ఏమయ్యాయి..కేంద్ర మంత్రి భూపేందర్ సింగ్ కు ఎంపీ అరవింద్ లేఖ రాయడం వలన తెలిసింది..జాతీయ రహదారి 61 ,63 లకు ఎంపీ అరవింద్ నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించారు.. యావర్ రోడ్ ఎందుకు విస్తరణ చేయలేకపోతున్నారు . మంత్రులను కలిసి ఫోటోలు దిగుతారు కదా...!కేంద్ర విద్యాలయం వల్ల పట్టణ, గ్రామాల విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది..10 ఎకరాల స్థలం ఎందుకు ఇవ్వలేకపోతున్నారు..చలిగల్ లో కాకుండా మీ సొంత లాభం కోసం మీ గ్రామం లో ఏర్పాటు చేయాలని ఎందుకు అంటున్నారు..మామిడి మార్కెట్ కు 20 ఎకరాల స్థలం ఇచ్చిన మీరు కేంద్ర విద్యాలయం కు ఇవ్వాలి మీరు..మున్సిపల్ ఛైర్పర్సన్ గా నేను ఉన్నపుడు ఎవరితో మాట్లాడినా మీరు తట్టుకోలేరు..మిమ్మలిని రాజకీయాల్లోకి తీసుకువచ్చిన కవితక్క జైలు లో ఉంటే కనీసం కలవకుండా రాత్రి కి రాత్రి దొంగ లాగా వెళ్ళి పార్టీ మారారు ఏం ఎల్ ఎ..ఎంపీ కి మీ గురించి తెలిసిన తర్వాత ఆయన ఉన్నది ఉన్నట్లు5 మాటాడారు..కేంద్రం నుండి 60 కోట్ల నిధులు ఎంపీ జగిత్యాల కు మంజూరు చేయించారు.ఎన్ని నిధులు కేంద్రం నుండి వచ్చినా ఎక్కడికి వెళ్తున్నాయి.. తెలవడం లేదు..మీ సొంత లాభాల కోసం కాంట్రాక్ట్ పనులు చేయిస్తున్నారు..మీ పనుల బిల్లు ల కోసం వెళ్ళి కలుస్తున్నారు..అభివృద్ధి, సంక్షేమం ఎజెండా గా బీజేపీ ముందుకు వెళ్తుంది..ప్రజల ఆశీర్వాదం తో ముందుకు వెళ్తున్న. అని ఆమె అన్నారు ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ నాగరాజు, నాయకులు జ్ఞానేశ్వర్, ఆముదరాజు, సిరికొండ రాజన్న, ఇట్యాల తిరుపతి, పవన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జ్యోతిరావు పూలే భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మహిళా జర్నలిస్టులను సత్కరించారు

"దేశంలోని ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలు ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదుర్కొంట ున్నాయో మహిళా జర్నలిస్టులు విశ్లేషించాలి. హైదరాబాద్ :దేశంలోని ప్రధాన మెట్రోపాలిటన్ సిటీలు ఎదుర్కొంటున్న ప్రమాదకర పరిస్థితులు సమీప భవిష్యత్తులో హైదరాబాద్‌కు తలెత్తకుండా నివారించడంతో పాటు ఈ నగరాన్ని ప్రపంచంలోనే మేటి నగరాలతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రణాళికలు రూపొందించామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అనుముల వెల్లడించారు. కాలుష్య నియంత్రణలో భాగంగా హైదరాబాద్‌లో తిరిగే ఆర్టీసీ బస్సులను 2026 డిసెంబర్ 9 నాటికి వంద శాతం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టబోతున్నామని చెప్పారు.#**InternationalWomenDay** సందర్భంగా జ్యోతిరావు పూలే భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు మహిళా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, హైదరాబాద్‌ను కాపాడుకోవడానికి, అంతర్జాతీయ నగరంగా రాణించడానికి, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వానికి అందరి సహకారం కావాలని కోరారు."దేశంలోని ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలు ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదుర్కొంటున్నాయో మహిళా జర్నలిస్టులు విశ్లేషించాలి. వర్షాలొస్తే ముంబయ్ అతలాకుతలమవుతోంది. వాయు కాలుష్యంతో ఢిల్లీ సతమతమవుతోంది. బెంగుళూరులో ట్రాఫిక్ సమస్యలు, వరదలొచ్చిన ప్పుడు చెన్నై ప్రమాదకర పరిస్థితులను గమనిస్తూనే ఉన్నాం. సమీప భవిష్యత్తులో చనఎనవతీుఝుం నివాసయోగ్యం కాని నగరంగా మారే పరిస్థితులు రావొద్దు. ఇలాంటి పరిస్థితులు హైదరాబాద్ నగరానికి తలెత్తకూడదనే ప్రణాళికలు రూపొందించాం. హైదరాబాద్‌లో వాయు నాణ్యత(AQI) ఇప్పటికే ఆరెంజ్ కేటగిరీకి చేరింది. మరింత ప్రమాదకంగా జీవించడానికి వీలులేని పరిస్థితులు తెచ్చుకోవద్దు. హైదరాబాద్‌లో చెత్త పేరుకుపోతోందని, దోమలు పెరిగాయనో, మూసీలో కాలుష్యం పారుతోందని, నియంత్రించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ప్రభుత్వం అందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టకుండా అది ఎలా సాధ్యం. నదుల్లో కాలుష్య నివారణకు ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, యూపీలో గంగా నది ప్రక్షాళన, గుజరాత్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులు చేపట్టినట్టే, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఎందుకు చేపట్టొద్దు. సుప్రీంకోర్టు, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాల మేరకు మూసీ నదికి సంబంధించి బఫర్ జోన్ విషయంలో 2012 లో నిబంధనలు రూపొందించారు. నాలా అయితే బఫర్ జోన్ ఎంతుండాలి. చెరువులైతే ఎంతుండాలి. నదులైతే ఎంతుండాలన్నది ఖరారు చేశారు. ఆ మేరకు మూసీ నది వెంట నాలా అయితే 10 మీటర్లు, నదికి 50 మీటర్ల బఫర్ జోన్ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు .కాలుష్య కారక మూసీ నది పునరుజ్జీవ కార్యక్రమంలో నిర్వాసితులకు ప్రభుత్వం సరైన సహాయం అందిస్తుంది. ప్రాజెక్టును అడ్డుకోవడంకన్నా బాధ్యత కలిగిన వారంతా నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడం లేదా వారికి మరే ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రభుత్వంతో చర్చించవచ్చు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు వద్ద ఒక అపార్ట్‌మెంట్‌పై ఈ మధ్య చర్చ జరుగుతోంది. 7 ఎకరాల ప్రాంతంలో ఉన్న అపార్ట్‌మెంట్ అంతే స్థలమిచ్చి, కొత్తగా నిర్మాణానికి అయ్యే ఖర్చును బ్యాంకులో డిపాజిట్ చేస్తామని చెప్పాం. లేదా నష్టపరిహారం తీసుకుని వేరే ప్రాంతంలో కట్టుకుంటామన్నా ఇబ్బంది లేదని ప్రభుత్వం పలు ప్రత్యామ్నాయాలను సూచించింది. మూసీ రివర్ ఫ్రంట్ ఫేజ్ -- 1 లో గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 5 వేల కోట్లు, పది వేల కోట్లు వెచ్చిస్తున్నారంటూ చిలువలు పలువలు చేసి ప్రచారం చేస్తున్నారు. గాంధీ విగ్రహం కోసం దాదాపు 70 కోట్లు, విజ్ఞాన కేంద్రం, ఆ



ప్రాంత అభివృద్ధి మొత్తంగా 200 కోట్లు మాత్రమే ఖర్చువుతుంది. ఈ వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టు సమగ్ర ప్రణాళికపై ఈ నెల 13 న పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వబోతున్నాం. కాలుష్య నివారణలో భాగంగా 2026 డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్‌లో ఆర్టీసీ ద్వారా వంద శాతం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెడుతాం. ప్రస్తుతం ఆర్టీసీలో 2800 బస్సులు డీజిల్‌తో నడుస్తున్నాయి. కాలుష్య నియంత్రణలో భాగంగా వాటి స్థానంలో 500 ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టాం. డీజిల్ వాహనాలను ఓఆర్ఆర్ అవతలి ప్రాంతాలకు తరలించి వాటి స్థానంలో డిసెంబర్ నూటిని నూరు శాతం ఈవీ బస్సులను ప్రవేశపెడుతాం. ఈవీ వాహనాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈవీ వాహనాలకు జీరో పన్ను పాలసీ తెచ్చాం. నగరంలో 2 లక్షల ఆటోలున్నాయి. డీజిల్, పెట్రోల్ ఇతర ఇంధన ఆధారంగా నడుస్తున్న ఈ ఆటోలను రెట్రోఫిటింగ్ కింద ఈవీలుగా మార్చాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నాం. నగరంలో కాలుష్య కారక రెడ్, ఆరెంజ్ కేటగిరీలోని పరిశ్రమలను నగరం అవతలి వైపునకు తరలిస్తున్నాం. దేశ జనాభాలో 2.5 శాతం ఉన్న తెలంగాణ జీడీపీలో 5 శాతం మేరకు దోహదపడుతున్న నేపథ్యంలో 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యాలను నిర్దేశించాం. 2047 నాటికి దేశ జీడీపీలో పది శాతం తెలంగాణ నుంచి దోహదపడాలి. ఈ లక్ష్యసాధనలో మహిళలు సంపూర్ణంగా సహకరించాలి. మహిళా జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపునిస్తుంది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేసే చోట మహిళలకు రక్షణ కోసం కమిటీలను ఏర్పాటు చేస్తాం. రక్షణ కల్పించడమే కాకుండా ప్రభుత్వం అవకాశాలను కల్పిస్తుంది. డెస్క్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో ఎవరికీ అన్యాయం జరగదు. మహిళలు ఆర్థికంగా ఎదిగిన కారణంగానే కొన్ని దేశాలు ఆర్థికంగా బలమైన దేశాలుగా నిలబడ్డాయి. సమాజంలో మహిళల పట్ల కొనసాగుతున్న వివక్షకు ముగింపు పలకాలంటే మహిళల శక్తిని గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలి. మహిళల శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదు. కష్టపడే వారికి గుర్తింపునివ్వాల్సిన బాధ్యత అందరిపైనా ప్రభుత్వాలపైనా ఉంది. దేశంలో అగ్రస్థానంలో తెలంగాణను నిలపాలన్న లక్ష్య సాధనలో మహిళా జర్నలిస్టుల సహకారం ఉండాలి. మహిళలకు ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా తెలంగాణకు గుర్తింపు తెచ్చుకుందాం.." అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి @Bhatti_Mallu గారు మంత్రులు @INC_Pongulet గారు, @iamkondasurekha గారు, @Ponn am_INC గారు, @azharflicks గారు, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస రెడ్డి గారు, @IPRTelangana కమిషనర్ సీహెచ్ ప్రియాంక గారితో పాటు మహిళా జర్నలిస్టులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# మహిళల పురోగతే దేశ అభివృద్ధికి పునాది: సీఐ నాగబాబు

**పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**మణుగూరు,మార్చి 08(మీడియా టుడే):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మణుగూరు పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ నాగబాబు, ఎస్ఐ నగేష్ కలిసి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని శాలువాలతో సత్కరించి, చిరు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జ్యోతి, ఝాన్సీ, నిరోష, కళ్యాణి తదితర మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా



సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ నాగబాబు మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని, సమాజంలో గౌరవంగా జీవించాలని అన్నారు. మహిళల ముఖాల్లో ఎప్పుడూ చిరునవ్వు ఉండాలని ఆకాంక్షిస్తూ, మహిళా సాధికారత కోసం అందరూ అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళల అభివృద్ధికి సింగరేణి అండ

**- సమాజ పురోగతికి మహిళల పాత్ర కీలకం - జీఎం దుర్గం రామచందర్**



**మణుగూరు, మార్చి 08(మీడియా టుడే):** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత, సమాజ నిర్మాణంలో వారి పాత్రపై అవగాహన కల్పించే విధంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దుర్గం రామచందర్, జనరల్ మేనేజర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని తెలిపారు. ఒకప్పుడు భూగర్భ గనుల్లో పని చేయడానికి మహిళలు వెనుకంజ వేసేవారని, కానీ నేడు వారు అధికారులు, కార్మికులుగా సింగరేణి సంస్థలో వివిధ విభాగాలలో సమర్థంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు వృత్తి విద్య, చేతివృత్తులలో శిక్షణలు అందించి ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా సింగరేణి సంస్థ కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ముఖ్యమైన శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. మహిళలలో ఉన్న సహనం, ధైర్యం, సంకల్పబలం సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు విద్య, ఉద్యోగం, సామాజిక సేవ వంటి అన్ని రంగాలలో మరింత పురోగతి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు క్లబ్ నందు మహిళలకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. నిర్వహించిన పోటీలలో విజేతలకు వేదికపై అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈనాటి సన్మానగ్రహీతలు ఆర్. కళ్యాణి, ప్రధానోపాధ్యాయిని, సింగరేణి కాలరీస్ హై స్కూల్, సారా, మ్యాట్రిన్, ఏరియా హాస్పిటల్ వారి సేవలను అభినందిస్తూ అతిథులు పుష్పగుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో భాగంగా మహిళలచే నిర్వహించిన నృత్యాలు, నాటికలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మహిళల స్వీయరక్షణ, సమాజంలో మహిళల గౌరవం, కుటుంబ విలువలు వంటి అంశాలపై ప్రదర్శించిన నాటికలు అందరినీ ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎంబి. శ్రీనివాస చారి, రమేష్,డి జి ఎం (పర్సనల్), ఐ ఎన్ టి యు సి బ్రాంచి సెక్రటరీ అబ్దుల్ రవూఫ్,సి ఎం ఓ ఏ ఐ ప్రతినిధి సతీష్ కుమార్, సేవా సమితి సెక్రటరీ షకీరా బేగం, ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీదేవి రమేశ్, జాయింట్ సెక్రటరీ హారతి నాగరమేష్, లేడీస్ క్లబ్ సభ్యులు,సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ ,డివై ఎస్ఈ (సివిల్) ప్రవీణ్ గారు, రాజ 2 సంక్షేమ అధికారి వంశీ కృష్ణ, అసిస్టెంట్స్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, డిప్యూటీ సూపరింటెండెంట్ యం. నరసింహా రావు, సేవా సమితి సభ్యులు, మహిళలు మరియు యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయోధ్యనగర్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**చెత్త నిర్వహణపై అవగాహన**

**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 08,మీడియా టుడే.**

ఖానాపూర్ మండలం పరిధిలోని అయోధ్యనగర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పరిశుభ్రతను మెరుగుపరచడం, చెత్తను సక్రమంగా నిర్వహించడం మరియు గ్రామంలో శుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ల నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలన్నారు. ఇలా చేయడం ద్వారా చెత్తను సులభంగా నిర్వహించడంతో పాటు గ్రామంలో పరిశుభ్రతను కాపాడుకోవచ్చని వివరించారు. అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను సక్రమంగా వినియోగించడం ద్వారా చెత్తను నియంత్రితంగా నిర్వహించవచ్చని తెలిపారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డంపింగ్ యార్డ్‌లోనే వేయాలని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ, సర్పంచ్ కూస విమల మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి




మరియు పరిశుభ్రత కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్‌లు, గ్రామ కార్యదర్శి, గ్రామ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ పరిశుభ్రతను కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంకల్పం వ్యక్తం చేశారు.

# సమాజ నిర్మాణంలో భాగస్వామిగా మారిన మహిళలు అన్నింట పోటీపడాలి

**:టీఎన్జీవో యూనియన్ - కోదాడ యూనిట్ కార్యాలయం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు**



**కోదాడ, మర్చి 08 (మీడియా టుడే)–:** టీఎన్జీవో యూనిట్ సంఘ ప్రాథమిక సభ్యులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అటు ఇంట్లో గృహిణీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ,ఇటు ఉద్యోగం లో రాణిస్తూ సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నటువంటి మహిళా ఉద్యోగులకు టీఎన్జీవో కోదాడ యూనిట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సమాజంలో మహిళలు ఎదుగుతున్న తీరు, అధిగమిస్తున్న సవాళ్లను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన టీఎన్జీవో కోదాడ యూనిట్ సంఘ ప్రాథమిక సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్ లో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులు బత్తిని మమత, రమాదేవి, రాధిక, మాతంగి స్రవంతి, నసీమ, మంజుల, కందుల ఝాన్సీ, దున్న లావణ్య, మాధవి, అరుణ, పిడమర్తి సునీత, పులిపాటి లావణ్య, లక్ష్మీ, శ్రీధర్, వేంకటనగేష్, మట్టపల్లి మహేశ్, గంటెపొంగు విక్రమ్ సాయిరాంరెడ్డి, పులి శ్రీనివాస్, రుద్రాక్షి భాస్కర్, రాజేష్, జగదీష్, పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం




**కోదాడ, మార్చి 08 (మీడియా టుడే)–:** కోదాడ పట్టణంలోని నయా నగర్ లోని బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. పాస్టర్ ఏసయ్య మాట్లాడుతూ మహిళలు అనేక రంగాల్లో పురుషులతో సమానంగా ఎదిగి దేశాభివృద్ధిలో తోడ్పడుతున్నారని అన్నారు ప్రతి రంగంలో మహిళల యొక్క ప్రతిరంగంలో మహిళల ప్రాధాన్యత ఎంతగానో ఉండాలని చదువుల్లోనూ రాజకీయంలోనూ బిజినెస లోను మహిళలు ఎంతగానో ముందంజలో ఉన్నారని కొనియాడారు. మహిళలు బైబిల్లోని మహిళలు వారి జీవిత చరిత్రలు అలాగే దేశ చరిత్రలో మహిళల యొక్క ప్రాధాన్యత ను శ్రీమతి భాగ్యశ్రీ నడిగూడెం మాజీ ఎంపీపీ శ్రీమతి యాతాకుల జ్యోతి మధుబాబు వివరించారు. పి ఆర్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయసంఘం ఉపాధ్యక్షులు బానోతు జగ్గు నాయక్ హెడ్ కానిస్టేబుల్ జాన్ శార మౌనిక అరుణా తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు మాజీ కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు శ్రీమతి వంటపాక జానకి ఏసయ్య మహిళలందరికీ గులాబీ పుష్పాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంగీత బృందం శ్రీమతి కవిత సీత సునీత కోటేశ్వరి కృష్ణవేణి సుధా తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ సైబరాబాద్ దేవాలయానికి భూమిపూజ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండా సురేఖ**

**దేవాలయ నిర్మాణంతో ఆధ్యాత్మిక సేవలు విస్తరిస్తాయి**



**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 08,మీడియా టుడే.** సైబరాబాద్ పరిధిలోని నలగండ్లలో నిర్మించబోయే అతి పెద్ద ఇస్కాన్ దేవాలయ నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమం రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాల నడుమ భక్తి భావంతో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఇస్కాన్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ భారతీయ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తోందని కొనియాడారు. కృష్ణతత్వాన్ని బోధించడంతో పాటు పేదవారికి అన్నదానం చేయడం గొప్ప సేవ అని తెలిపారు. ఈ దేవాలయ నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో దేవాలయ నిర్మాణానికి భూమి కోసం ఇస్కాన్ ప్రతినిధులు ఎన్నోసార్లు ప్రయత్నించినా స్థలం కేటాయించలేదని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని ఇస్కాన్ దేవాలయ నిర్మాణం కోసం 6000 గజాల భూమిని 22 సంవత్సరాల పాటు లీజ్‌పై కేటాయించినట్లు తెలిపారు. ఇస్కాన్ దేవాలయం నిర్మాణంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజానికి మేలు జరుగుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, నాయకులు జగదీశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఇస్కాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కోరుట్ల మీడియా టుడే- మార్చి 18**

శివసాయి మహిళా కిట్టి ఆధ్వర్యంలో ఆదివారం రోజు అమోఘం బ్యాంక్వెట్ హాల్ లో అంతర్జాతీయ దినోత్సవ సంబరాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కిట్టి మహిళలు ఆటలు పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఒకరినొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు రాణిస్తున్నారని అన్నారు. మహిళల హక్కులు సమానత్వం మరియు సాధికారతకు ఈరోజు ప్రత్యేకంగా అంకితం చేయబడిందని పేర్కొన్నారు. మహిళలపై హింస వివక్షణం నిర్మూలించాల్సిన అవసరాన్ని పలువురు నొక్కి చెప్పారు. మహిళల సాధికారతే సమాజ పురోగతికి మూలమని పలువురు మహిళలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త వినోద, కంటాల లహరి, గుడిసె శివ జ్యోతి, ఎర్ర సుధారాణి, దేవరశెట్టి సరిత, ఉప్పలపు మమత, ఏనుగందుల వనజ, కొండూరి జ్యోతి, తిరుమల రాధిక, చాడ సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**విద్యార్థి దశ నుంచే మహిళా సాధికారతపై అవగాహన అవసరం: నాగుల జ్యోతి**



మణుగూరు,మార్చి08(మీడియా టుడే): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మణుగూరులో మహిళా చైతన్యం వెల్లివిరిసింది. ఆదివారం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లో 'యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎయిడ్ సంస్థ నాగుల జ్యోతి ముఖ్య నిర్వాహకులుగా వ్యవహరించారు. మహిళా సాధికారతే లక్ష్యంఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములవుతున్నారని కొనియాడారు. కేవలం వంటింటికే పరిమితం కాకుండా, ఆకాశమే హద్దుగా నేటి మహిళలు దూసుకుపోతున్నారని హర్షం వ్యక్తం చేశారు. "మహిళా సాధికారత అనేది కేవలం ఒక నినాదం కాదు.. అది నేటి సామాజిక అవసరం" అని వారు నొక్కి చెప్పారు. విద్యార్థి దశ నుంచే బాలికలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిభకు పట్టాభిషేకం -- ఘన సన్మానం సమాజంలోని వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న మహిళా మూర్తులను గుర్తించి, వారిని 'ఎయిడ్' సంస్థ తరపున ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి, జ్ఞాపికలతో వారి ప్రతిభను కొనియాడారు. ఈ సన్మానం తమ బాధ్యతను మరింత పెంచిందని పురస్కార గ్రహీతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ఏజిహెచ్ఎస్ ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు మహాలక్ష్మి, ఐ. రాణి, ఏ. రాజ్యలక్ష్మి, సుబ్బలక్ష్మి, పద్మావతి, ప్రభుత్వ సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ ఐ.సి.డి.ఎస్ ప్రతినిధి కె. సుమ, బీసీ హాస్టల్ నిర్వాహకురాలు దుర్గ, అడ్వకేట్ దాసరి కవిత, ఎన్. జ్యోతి, డి. మౌనికలతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు

# అద్భుతం అనితర సాధ్యం కోదాడ పశు ఔషధ బ్యాంక్ సేవలు

**1.55 లక్షల విరాళం రివాల్వింగ్ ఫండ్ తో సంవత్సరం లో 9.43 కోట్ల అదనపు సంపద సృష్టి**

**జిల్లా నూతన పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా బోడేపూడి శ్రీనివాసరావు**

**కోదాడ, మార్చి 08 (మీడియా టుడే)-:**
సూర్యాపేట జిల్లా పశువైద్య శాఖ కి నూతనంగా పశువైద్య మరియు పశు సంవర్ధక అధికారిగా భాద్యతలు తీసుకున్న తరువాత తొలి పర్యటనలో కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలను సందర్శించిన డా బోడేపూడి శ్రీనివాసరావుని సాదరంగా ఆహ్వానించి పూల బోకెతో సత్కరించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య. అనంతరం డా బోడేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఇదే వైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసి ఆదివారం జిల్లా అధికారిగా ఇక్కడికి సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. అప్పటికీ ఇప్పటికీ వైద్యశాలలో సమూలమైన మార్పులు జరిగాయని, ముఖ్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా డా పి పెంటయ్య ఆలోచన తో ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ గడిచిన సంవత్సర కాలంలో దాతల సహకారంతో కేవలం ఒక లక్షా యాబది అయిదువేల విరాళం రివాల్వింగ్ ఫండ్ గా వాడుతూ పశుపోషకులకు 24 వేల లీటర్ల కాల్షియం కాల్షియం , 17 టన్నుల ఖనిజ లవణ మిశ్రం, 6 వేల లీటర్ల లివర్ టానిక్, 8 వందల లీటర్ల ఐరన్ టానిక్ లు కంపెనీ తయారీ ధరలకే పంపిణీ చేయడం తో రైతులకు మిగిలిన డబ్బులు మరియు వీటి వాడకం వలన పెరిగిన పాల ఉత్పత్తుల ద్వారా అందించడం ద్వారా పశుపోషకులకి 9.43 కోట్ల రూపాయల అదనపు సంపద సృష్టించడం పశుసంవర్ధక శాఖ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోతుందని, ఎంతో రిస్క్ తీసుకొని అదనపు పనిభారం భరిస్తూ పశు ఆరోగ్యం మరియు పశుపోషకులకు భరోసా గా నిరంతర కృషి చేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య సేవలు అభినందనీయం అన్నారు. కార్యక్రమములో కాపుగల్లు పశువైద్యాధికారి డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది రాజు పాల్గొన్నారు




# ఎన్ఆర్ఎస్ కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కోదాడ, మార్చి 08 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమెను కాలేజీ కి చెందిన మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఆకాంక్షించారు. నేటి విద్యార్థులే రేపటి మహిళలని విద్యార్థులు చదువులు రాణించి నారీ శక్తిని లోకానికి చాటాలని కోరారు. అనంతరం కాలేజీ మహిళ ఉద్యోగులను ఆమె సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ వడ్డే రాజేశ్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ జీవి, అకాడమిక్ అడ్వైజర్ రామయ్య, వైస్ ప్రిన్సిపల్ పిఎన్ఆర్, క్యాంపస్ ఇన్చార్జులు మౌనిక, కాంగ్రెస్ నాయకురాలు నెమ్మది దేవమణి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సేవలకు గౌరవం మనుబోతులగడ్డలో మహిళా దినోత్సవ వేడుకలు

**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 08,మీడియా టుడే,**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ మండలం పరిధిలోని మనుబోతులగడ్డ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ఎంపి వైద్యుడు గోవిందు కవిత కుమారస్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలను శాలువాలతో సన్మానించి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీలత అశోక్ యాదవ్‌తో కలిసి కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు కుటుంబం, సమాజం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కృషిని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కుమారస్వామి పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే సమాజం వారికి మరింత గౌరవం, ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామంలోని మహిళలను శాలువాలతో సన్మానిస్తూ మహిళల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గొడుగు రమ యాకన్న, పోలీస్ కానిస్టేబుల్ సరిత, ఏఎన్ఎం తేజావత్ పరోశిని, అంగన్వాడీ టీచర్ కవిత, ఆశా వర్కర్ వేల్పుల దేవేంద్ర, ములుకుంట్ల మాధవి, అల్లం సంధ్య, ఎస్కే ఫరీదా, మద్రి అయిలమ్మ, వరికుప్పల రజిత, బోనగిరి సారయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మహిళలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.



# అల్గునూరులో 'ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక'

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , మార్చి 08 :**
క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని వాటిని సత్వరం పరిష్కరించాలన్నదే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ఉద్దేశమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరులో ఆదివారం 'ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' కార్యాచరణలో భాగంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వరకు గ్రావిటీ రోడ్ నిర్మాణ పనులకు, ఎర్రం లక్ష్మారెడ్డి ఇంటి వద్ద నుంచి వాగు వరకు నిర్మించబోయే డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు, ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. అల్గునూరు అభివృద్ధికి ఇప్పటికే అనేక పథకాల కింద నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ దృష్టికి రోడ్డు సమస్యను తీసుకు రాగా, వెంటనే మట్టి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. అల్గునూరులో జఠిలంగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య కూడా త్వరలోనే తీరనున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్ కాల్వ మల్లేశం, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, ఆలయ చైర్మన్ కంది అశోక్ రెడ్డి,పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణ రెడ్డి, సింగిరెడ్డి స్వామి రెడ్డి ఎస్ శ్రీనివాస్, కుంబాల లింగయ్య, అనోహర్, పడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెండే రాధ - పోచయ్య దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్, సుడా చైర్మన్ లతో కలిసి పాల్గొన్నారు.

# పేద ప్రజలపై పన్నుల భారం కార్పొరేటర్లకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం

**వంట గ్యాస్ ధర పెంపుపై నిరసన తెలిపిన సిపిఎం**

**మీడియా టుడే మధిర:**
పేద ప్రజలపై పన్నుల భారం మోపుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పేద మధ్యతరగతి ప్రజలు అల్లాడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎర్రుపాలెం మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సిపిఎం పార్టీ స్థూపం వద్ద ఆదివారం గ్యాస్ బండలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ పై 60 రూపా యలనువాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్పై 115 ధరలు పెంచి సామా న్యుడి నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఈ నేపథ్యంలో గ్యాస్ ధరలు పెంచి పేద మధ్య తరగతి కుటుంబాలపై పెనుబారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ ధర వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు హనుమంతరావు, గామాస్ జోగయ్య, కూడెల్లి నాగేశ్వరరావు, సామ్రాజ్యం, వెంకటేశ్వరరావు, దూదిగం బసవయ్య, వేముల వెంకటేశ్వం రావు, కోలా రాములు, సగ్గుర్తి వెంకట కృష్ణ, వీరంకి శ్రీనివాస్ సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు




# రాజ్యాంగ హక్కుల పరిరక్షణతోనే మహిళా సాధికారత సాధ్యం: వంగల రాగసుధ




**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 08,మీడియా టుడే.**
వరంగల్ జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమైక్య (ఐా×ఖీణఔ) ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహి ంచారు. అనంతరం "రాజ్యాంగ హక్కులు -- మహిళా సాధికారత" అనే అంశంపై స్థానిక ఓంకార్ భవన్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐా×ఖీణఔ జిల్లా అధ్యక్షురాలు మాలోతు ప్రత్యూష అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐా×ఖీణఔ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సమాన హక్కులు, గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం జరిగిన పోరాటాలను గుర్తు చేసే ముఖ్యమైన రోజు అని తెలిపారు. భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులను హామీ ఇచ్చినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే- బొల్లం



మీడియా టుడే మార్చి 08 కోదాడ (నడిగూడెం)-:
నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో ఆదివారం నడ్డి బద్రి సౌజన్య ల రిసెప్షన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నదే సర్కార్ అభిమతం

**-వీ.వో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 8 :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వీ.వో భవనం పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు.అనంతరం సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కవ్వంపల్లి అనురాధ తో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ అభిమతమన్నార ు.ఆకాశంలోనే కాకుండా మహిళలు అన్య రంగాల్లోనూ అగ్రగామి గా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు.ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకుం టున్నారన్నారు. మహిళల స్థితిగతులు బాగు పర్చేందుకు, ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నదని చెప్పారు. ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాల సందర్భంగా మాత్రమే మహిళలను గౌరవించుకోవడం సరికాదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉద్దేశించిన అనేక పథకాల ద్వారా ప్రతిరోజు మహిళలను గౌరవిస్తూనే ఉన్నారని చెప్పారు. మహిళలు సాధికారత సాధించే విధంగా చర్యలు తీసుకోవడమే కాకుండా వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తోపాటు ఉచిత విద్యుత్తు, రాయితీపై గ్యాస్ సిలిండర్ ల పంపిణీ చేస్తూ మహిళలకు సముచిత గౌరవాన్ని ఇస్తున్నారని చెప్పారు. మహిళలు ఎవరికీ తీసిపోరని, మగవారికి సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ ఆధిక్యతను చాటుతున్నారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శశికళ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉట్కూరు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజఇల్లంతకుంట మండలం తాళ్లళ్లపల్లి గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణ పనులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అందులో భాగంగానే తాళ్లల్లపల్లి పంచాయతీ భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు.రేణికుంటలో. తిమ్మాపూర్ మండలం రేణిగుంటలోని మన ఫార్మ్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఖాసింపేట్ గ్రామానికి చెందిన బద్దం పద్మ - రాజేశ్వర్ రెడ్డి దంపతుల కుమార్తె వివాహ వేడుకకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్,ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన సతీమణి అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ కవ్వంపల్లి అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అక్షితలు వేసినూతన వధూవరులను ఆశీర్వదించారు.

మీడియా టుడే

సోమవారం,మార్చి 9, 2026


## నిశ్చయతాంబూల వేడుకకు హాజరైనరాయల.దుర్గాప్రసాద్



**నేలకొండపల్లి మార్చి 8 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని మంగాపురం తండా గ్రామనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్యా కొట్యాకుమారుడుని శ్చయతాంబూల వేడుక ఆదివారం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లాడిసిసి మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. హాజరయ్యారు ఈ సందర్భంగానూతన వధూవరులు భార్గవ్ – పరమేశ్వరి లను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరించారు.ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు చెరువు మధరం మత్స్యశాఖ సొసైటీ ఉపాధ్యక్షులు ధీరవతు రాధాకృష్ణ మూర్తి,నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా సీత్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు తేజవతు కోటేశ్వరరావు,ధనవత్ సైదులు.తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా క్రిషన్ రామ్ రెడ్డి అన్నప్రాసన వేడుకలు



**మీడియా టుడే మధిర:**

ఎర్రుపాలెం మండల పరిధిలోని వెంకటపురం గ్రామ సర్పంచి బొగ్గుల గోవర్ధన్ రెడ్డి మనవడు బొగ్గుల నరేందర్ రెడ్డి, స్వాతి (యూఎస్ఏ) దంపతుల ముద్దుల తనయుడు క్రిషన్ రామ్ రెడ్డి అన్నప్రాసన కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభంగా జరిగింది. ఈ వేడుకలలో రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, బంధు గణము, అధికారులు, అనధికారులు, వివిధ పార్టీ నాయకులు, గ్రామస్తులు, ఆహ్వానితులు, మండల ప్రజా ప్రతినిధులు విరివిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి ఆశీస్సులు అందజేశారు

## ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 3,4,6 ,8 డివిజన్ల సమావేశం

**సమావేశం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాగండ్ల**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఆదివారం ఖమ్మం 3,4,6,8, కార్పొరేషన్ పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగబండ్ల దీపక్ చౌదరి పాల్గొన్నారు. దీపక్ చౌదరి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శ్రీకారం చుట్టాలని అన్నారు. వారితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రం బాలగంగాధర్ తిలక్, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ఖమ్మం ఎన్టిసి అధ్యక్షుడు నరాల నరేష్ ,మోహన్ నాయుడు, నగర ఓబీసీ సెల్ బాణాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, ఏలూరు శ్రీనివాస్ రావు ,కాంగ్రెస్ నాయకులు ఫరీద్ ఖాద్రి , స్వర్గీయ మూడో డివిజన్ కార్పొరేటర్ స్వర్గీయ జగన్ తనయుడు మనీష్ , నాలుగో డివిజన్ అధ్యక్షుడు ఏదిరా నరేష్ ,మరికంటి కృష్ణ, ఆరో డివిజన్ అధ్యక్షుడు వీరయ్య గౌడ్, శశి , సీతారాములు, కోనేటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతమైననెలనెలఉచిత వైద్య శిబిరం165 మంది రోగులకు వైద్య సేవలు

**ప్రజలకు అందుబాటులో అదునాతన వైద్య సేవలు**

**ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు**



**నేలకొండపల్లి మార్చ్ 8 మీడియా టుడే**

నేలకొండపల్లి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 39వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 165మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ, చెవి, ముక్కు, గొంతు, నేత్ర వైద్య చికిత్సలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెల నెలా వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎన్టీఆర్ ఫౌండేషన్ నిరంతరం పాటుపడుతుందని అన్నారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ రంజిత్ రావెళ్ల ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ), డాక్టర్ గుడుపూడి రాజేష్ ఎంబిబిఎస్ డీఎన్బీ చెవి ముక్కు గొంతు వైద్యనిపుణులు, డాక్టర్ జయశ్రీ అడపా నేత్ర వైద్య నిపుణులు ఎంబిబిఎస్ యంఎస్ ఆప్తమాలజీ ఫెల్లో ఇన్ ఐఓల్ యంటీరియర్ సెగ్మెంట్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైద్య సేవలకు సహకరించిన వాలంటీర్లకు బీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన ఈగ అనిల్ కుమార్, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, షేక్ తానీష,కు ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలుతెలియజేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శికొప్పులవెంకటరామిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు కట్టెకోల వెంకటేశ్వర్లు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, షేక్ జమాల్ పాషా, వాలంటీర్ సేవలు అందించిన వల్లంచెట్ల భాస్కరరావు, కొత్త సోమశేఖర్, చిట్ల భాస్కర రెడ్డి, ఏలూరి కోదండ రామారావు, దండా సైదారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, మార్చి 8 :**

శివసాయి మహిళా కిట్టి ఆధ్వర్యంలో ఆదివారం రోజు అమోఘం బ్యాంక్వెట్ హాల్ కోరుట్ల లో అంతర్జాతీయ దినోత్సవ సంబరాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కిట్టి మహిళలు ఆటలు పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఒకరినొకరు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు రాణిస్తున్నారని అన్నారు. మహిళల హక్కులు సమానత్వం మరియు సాధికారతకు ఈరోజు ప్రత్యేకంగా అంకితం చేయబడిందని పేర్కొన్నారు. మహిళలపై హింస వివక్షణం నిర్మూలించాల్సిన అవసరాన్ని పలువురు నొక్కి చెప్పారు. మహిళల సాధికారతే సమాజ పురోగతికి మూలమని పలువురు మహిళలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త వినోద, కంటాల లహరి, గుడిసె శివ జ్యోతి, ఎర్ర సుధారాణి, దేవరశెట్టి సరిత, ఉప్పలపు మమత, ఏనుగందుల వనజ, కొండూరి జ్యోతి, తిరుమల రాధిక, చాడ సునీత తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్ జి ఓస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**




ఖమ్మం : నగరంలోని వీడిఓస్ కాలనీ లో ఉన్న తెలంగాణ ఎన్జీవోస్ (టీఎన్జీవోస్) ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నేతలు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్నిఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల,టీజీఈజెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదేన శ్రీనివాస్ ట్రెజరర్ వలపు వెంకన్న,రాష్ట్ర కార్యదర్శి జైపాల్, యర్రా రమేష్ శ్రీకాంత్ మహిళా విభాగం నాయకులు లలిత కుమారి, రాధికా రెడ్డి, విజయ, మృదుల,సుబ్బమ్మ లావణ్య, శ్రావణి, పద్మ, రాంబాయి సంఘం ముఖ్య నేతలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.మహిళా శక్తికి గుర్తింపు సమాజ అభివృద్ధిలో మరియు పరిపాలనలో మహిళా ఉద్యోగులు పోషిస్తున్న కీలక పాత్రను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. కార్యాలయాల్లో మహిళలకు ఎదురవుతున్న సవాళ్లు మరియు వారి హక్కుల గురించి చర్చించారు.సాంస్కృతిక ప్రదర్శనల వేడుకల్లో భాగంగా మహిళా ఉద్యోగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను సంఘం నేతలు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. మేయర్ నీరజ మాట్లాడుతూ, మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, పని ప్రదేశాల్లో వారికి మరింత భద్రత మరియు సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు.ఈ వేడుకలో టీఎన్జీవోస్ మహిళా విభాగం ప్రతినిధులు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్త్రీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**స్త్రీ భూదేవితో సమానం - అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనశీ**

**పార్టీలో దివ్యాంగుల సెల్ ఏర్పాటుకు కృషి- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా స్త్రీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, స్త్రీ భూదేవితో సమానమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా దివ్యాంగురాళ్లతో వారి అధ్యక్షులు భవాని చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వేల్పుల మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నూతి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వలన నేటి ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుల కొంత ఆలస్యం మాత్రమే, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. దివ్యాంగుల పెన్షన్లు పెంచడానికి ప్రభుత్వానికి గుర్తు చేస్తామని తెలిపారు. జిల్లాలో సుమారు 36 వేల మంది దివ్యాంగులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వారి కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటుచేసి కమిటీని నియమించి రాజకీయంగా చైతన్యం చేస్తామని హామీ ఇచ్చారు. స్త్రీని గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. స్త్రీ ఓర్పుకు మారుపేరని తెలిపారు. ఎన్ని సమస్యలు వచ్చినా తన కుటుంబాన్ని చక్కదిద్దటం స్త్రీ బాధ్యతగా వ్యవహరిస్తుందని గుర్తు చేశారు. దివ్యాంగుల పెన్షన్లు పెంచడంతోపాటు ఉపాధి వారి పిల్లల చదువులకు కావలసిన ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో వికలాంగ మహిళలకు స్వీట్లు పంచి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భవాని చౌదరి, తేలూరి సుజాత, మేరుగు నాగమణి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలురాజకీయంగా, ఆర్థికంగాఎదగాలి

**భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**



**నేలకొండపల్లి మార్చి 8 మీడియట్ డే**
భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండలం మహిళా మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో .ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మహిళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు రాజకీయంగా ,ఆర్థికంగా ఎదగాలనీ, కేంద్ర ప్రభుత్వం మహిళకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు,నిరుపేద మహిళకు ఉజ్వల పథకం ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా ఉచిత గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం మహిళకు అత్యధిక శాతం ఇవ్వాలని అన్నారు,ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, మహిళలు దుస్సా శైలజ, రమాదేవి, మహిళలు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ కానిస్టేబుళ్లను సత్కరించిన అడిషనల్ డీసీపీ



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : సమాజ భద్రత, చట్ట పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అభినందనీయమని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ లోని మహిళా పోలీస్ కానిస్టేబుల్స్,అధికారుల సేవలను గుర్తించి, వారి ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ.. శాలువాలు, జ్ఞాపికలతో అడిషనల్ డీసీపీ ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో మహిళల భాగస్వామ్యాన్ని, వారి అంకితభావాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని, అన్ని కేసుల్లో సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ.. ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి భార్యాభర్తలను ఒక్కటి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల పురోగతే దేశ అభివృద్ధికి పునాది

**సర్పంచి మండవ వెంకటాద్రి.**

**కలకోవ సిపిఎం ఆఫీసులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 8 కోదాడ (మునగాల)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మునగాల మండలం కలకోవ గ్రామంలో సిపిఎం ఆఫీస్ లో మహిళలకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలకు శాలువాలతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో సర్పంచి వెంకటాద్రి మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని, సమాజంలో గౌరవంగా జీవించాలని అన్నారు. మహిళల ముఖాల్లో ఎప్పుడూ చిరునవ్వు ఉండాలని ఆకాంక్షిస్తూ, మహిళా సాధికారత కోసం అందరూ అహర్నిశలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలో మహిళా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐదవ్వ రాష్ట్ర మహిళా కమిటీసభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి సిపిఎం పార్టీ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మరియు మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం పార్టీ మునగాల మండల కమిటీ సభ్యులు సర్పంచి మండవ వెంకటాద్రి, సురభి రేణుక, మాజీ ఎంపీటీసీ మహిళా కమిటీ సభ్యులు బుర్రి చంద్రకళ, అనంత ఉమా, మండవ వెంకటరమణ, కందిబండ రమాదేవి, తిప్పని నవ్య, మండవ చంద్రమ, కొమ్మరాజు శేషమ్మ, మండవ ధనలక్ష్మి, సురబి లక్ష్మి, కుమ్మజడ నాగమ్మ, చిర్ర లింగమ్మ, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## మహిళ దినోత్సవ వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-మార్చి 8:**
రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహిళ వార్డ్ సభ్యులను, మహిళ ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోదాసు రాజేష్, వార్డ్ సభ్యులు బోదాస్ లక్ష్మి వెంకటి, సూరా మాధురి మురళి, పల్లపు అశోక్, బోదాసు రాజేశ్వరి రాజారెడ్డి, పల్లపు వెంకట్, బోదాస్ వెంకవ్వ రాజయ్య, బోదాస్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి దివ్య జ్యోతి, అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత, కారోబార్ జలంధర్, ఆశ వర్కర్ సుమలత, వివోఏ రోజ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసాకు నిధులు కేటాయించాలి

**వ్య.కా.సం..నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**( సూర్యాపేట జిల్లా)// హుజుర్ నగర్ : మీడియా టుడే ప్రతినిధి ఉప్మా రావు : మార్చి 08:**
తెలంగాణ అసెంబ్లీలో ఈనెల 20న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ కార్మికుల ఆత్మీయ భరోసా కొరకు నిధులు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన హుజూర్నగర్ లో పాత్రికేయుల సమక్షంలో మాట్లాడుతూ.... కేవలం వ్యవసాయ కూలీగా జీవిస్తూ ఎలాంటి భూమి గానీ ఇతరత్రా ఎలాంటి ఆధారాలు లేకుండా జీవిస్తున్న నిరుపేదలైన ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని, ఇప్పటికీ మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా ఆత్మీయ భరోసా కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క కేంద్ర ప్రభుత్వం కూడా ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుందని అందుకోసమే ఆ పథకంలోని మహాత్మా గాంధీ పేరు తొలగించిందని ఇటీవల పేరు మార్చే సాకుతో ప్రధకాన్ని రద్దుచేయవచ్చు అనే అనుమానం కలుగుతుందని, గ్రామీణ పేదల జీవితాలకు ఇది మూలాధారమని, గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతంచేసిందని గతంలో ఈ పథకాన్ని తీసుకొచ్చినప్పుడు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ముక్త కంఠంతో సమ్మతించాయని అలాంటి పథకానికి ఉన్న ఫళాన పేరు మాత్రం ఎందుకు మార్చారని సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అనేక ఉద్యమాలు నిర్వహించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో ఈ పథకం కోసం కేంద్ర నిధులు 90 శాతం ఉండేది దానిని ఇప్పుడు 60 శాతం తగ్గించాలని చూస్తున్నారని, దీనిని పేద రాష్ట్రాలు భరించలేవని చివరికి పథకం కుప్పకూలి పోతుందని గతంలో గ్రామ పంచాయతీలు ఈ పథకం కింద పనులు చేయించే వాళ్ళని కొత్త బిల్లు పంచాయతీలకు హక్కులను మాయం చేస్తుందని ఎవరి ఇష్టానుసారంగానో బిల్లు ఆమోధించాలని ప్రయత్నం చేస్తే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు జడ వెంకన్న, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికభరత్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ధూళిపాల రామకృష్ణ, మరియు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# నేలకొండపల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కేక్ కట్ చేసినభాగం సరోజిని మారిశెట్టి విజయదుర్గ**

**నేలకొండపల్లి మార్చి 8 మీడియా టుడే**
నేలకొండపల్లి పట్టణంలోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య నాయకులు భాగం సరోజిని,మారిశెట్టి విజయదుర్గ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి సాధించాలన్నారు.మహిళలు అందరూ కలిసి కట్టుగా ఉంటే సాధించలేనిది ఏమీ లేదని. మహిళలు పురుషులతో సమానంగా అన్ని చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యుడు బాగం నరసింహారావు,సిపిఎం నాయకుడు పగిడి కత్తుల నాగేశ్వరరావు,సిపిఐ నాయకులు బడుగు మాధవరావు, మహిళా నాయకులు బడుగు రాజేశ్వరి, గుడిమెట్ల నాగమణి, ఎచ్చెర్ల శారధ, భూక్యా భారతి, గుగులోతు రోజా, ముత్తవరపు రమాదేవి ,ఊడేబోయిన వెంకటం ˘మణ, ఊటుకూరి విజయ, కట్టేకోల ఉషా,మందాటి సిందు, మద్దినేని రజిని, అంబటి సుప్రియ, జాస్మీ, తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళ అభ్యున్నతికి కృషి చేసింది తెలుగుదేశమే**

**పలువురు మహిళలను సత్కరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు**



**( సూర్యాపేట జిల్లా)// హుజుర్ నగర్ : మీడియా టుడే మార్చి08:**
మహిళా అభివృద్ధికి వారి సంక్షేమానికి కృషి చేసింది తెలుగుదేశం మాత్రమేనని ఆ పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలో స్వతంత్ర సమరయోధురాలు పోతన బోయిన కమలమ్మ , మాజీ ఎంపీపీ ఆళ్ల భాగ్యమ్మ చౌదరి , స్థానిక మైనార్టీ మహిళ ౦ఎ జాపర్ బీ లను పూలమాలలు , శాలువాలతో సత్కరించి అభినందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం వారు మాట్లాడారు. ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టడంతో పాటుగా 33% రిజర్వేషన్ , డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పాటుపడిందన్నారు అంతే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్ లు గా మహిళలను నియమించిన చరిత్ర కూడా తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్ము గాని వెంకటేశ్వర్లు గౌడ్ , టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశ పతి , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేకల వెంకటేశ్వర్లు యాదవ్, గుండెమీద వెంకన్న యాదవ్, కొమ్ము శ్రీనివాస్ , కీసరి సైదులు, జాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయం నందు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మభ్యపెట్టి మహాలక్ష్మి,స్కూటీ లు గాని కళ్యాణ లక్ష్మి,ఉద్యోగం లేని మహిళలకు మూడు 2500 ఇస్తామని చెప్పి పథకాలు అమలులో మోసం చేసిందని అన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం చేసిన మోసాలకు ప్రతి మహిళా ఆక్రోషం వెళ్ళగక్కుతూ ఉన్నారు.రాబోయే రోజుల్లో చట్ట సభల్లో కూడా మహిళా రిజర్వేషన్ రాబోతుంది.రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ గాని పార్లమెంట్ లో గాని మహిళలకు అవకాశం కల్పిస్తామని అన్నారు. ఇప్పటికే స్థానిక సంస్థల్లో ఏబై పర్సంట్ సీట్లు కేటాయించడం జరిగింది.మహిళా సాధికారిత కోసం మహిళలకు అన్ని విషయాలలో బిఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పిస్తుందని పార్టీ పటిష్ట కోసం పని చేయాలని అన్నారు. సిడబ్ల్యుసి చైర్మన్ భారతీరాణి ని సన్మానించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నాయుకురాళ్ళు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: మార్చ్ 08**



శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఫౌండర్ ఽ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ సోదరుడు మల్లారపు శ్రీహరి కూతురు మహేశ్వరి క్రాంతి కుమార్ గౌడ్ వివాహ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారులక్ష్మారెడ్డి ,మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, రామగుండం ఎమ్మెల్యే మనాలి రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్రెష్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఐఏఎస్ యం వి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు హరి వర్ధన్ రెడ్డి తదితరులు నవ వధూవరులను ఆశీర్వదించారు.

## అక్షరమే ఆయుధంగా బావమే ప్రాణంగా నేలగర్వించినసరస్వతిపుత్రికలు



**నేలకొండపల్లి మార్చి 8 మీడియా టుడే**

అక్షర తపస్వినులు1963 నాటి ఆ ముత్తైదువలు.అది ఒక చైతన్య స్రవంతి.అనంత కాల గమనంలో నిలిచిపోయిన ఒక అపురూప దృశ్యం!అక్షరమే ఆయుధంగా, భావమే ప్రాణంగాతెలుగు నేల గర్వించిన సరస్వతీ పుత్రికలు వీరు.ముప్పైఏళ్ళఆనాటికాలపువెలుగుల్లో.ఒకే వేదికపై కొలువుదీరిన ఎనిమిది విజ్ఞాన శిఖరాలురంగనాయకమ్మ కలం నుంచి జాలువారిన సామాజిక విప్లవం,యశోద రెడ్డి యాసలో పలికిన తెలంగాణ మట్టి సువాసన,రాజకీయ హుందాతనాన్నిఅద్దినరాఘవమ్మ నటనలోనూ, రచనలోనూ బహుముఖ ప్రజ్ఞాశాలి భానుమతి!వీరు కేవలం పేర్లు కావు..తెలుగు సాహిత్య వినీలాకాశంలో ధ్రువతారలు!ఇల్లిందల వారి కథల్లో దాగిన మానవీయ విలువలు,జానకీ రాణి రేడియో తరంగాలపై వినిపించిన జ్ఞానవాణి,ఉటుకూరి వారి పరిశోధనల్లో వెలిగిన మహిళా చరిత్ర,తెన్నేటి హేమలత సృజించిన మనోహర మాలికలు!ఆనాడు ఆకాశవాణి వేదికపై వారు సాగించిన అక్షర యజ్ఞం,నేటి తరానికి వెలుగునిచ్చే దారి దీపం.స్త్రీ అంటే కేవలం ఇంటికి పరిమితం కాదని,సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి అని చాటిన ధీరవనితలుకాల గడిచినా.తరాలుమారినా.ముద్రితమైన వారి అక్షరం అమరం!స్మృతి పథంలో నిలిచిన ఆ దృశ్యం అజరామరం!

## ఆస్తి పన్నుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర సర్కిల్ మార్చ్ 08**



కీసర సర్కిల్-01 పరిధిలోని ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా 3వ రోజు ఆదివారం సర్కిల్ పరిధిలో ఆస్థి పన్నుల సమస్యలను పరిష్కరించుట కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి, ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఇంచార్జ్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర రావు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక చేయూత



**రాయికల్-మీడియా టుడే-మార్చి 8:**

రాయికల్ పట్టణానికి చెందిన పెండెల రాజేష్ రెండు కిడ్నీలు దెబ్బతినడంతో ఆరోగ్యం క్షీణించింది. పేదరికంతో చికిత్స చేయించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న రాజేష్ తో పాటు 2008-09 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుకున్న మిత్రులు ఆదివారం 92వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు స్పందించి మిత్రుని చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

# ఆరోగ్యవంతమైన మహిళల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 8, 2026**: ఆరోగ్యవంతమైన మహిళల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం రూపొందుతుందని, ఈ క్రమంలో 14 సంవత్సరాల వయసు నుండి 15వ సంవత్సరంలో ఉన్న బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్ అధికారులతో కలిసి హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో 14 సంవత్సరములు నిండిన బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో తల్లిదండ్రులకు పాఠశాలలలో ఉపాధ్యాయుల ద్వారా, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని, గర్భాశయ, ముక్కు ద్వారా క్యాన్సర్లను రాకుండా వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యాక్సిన్ తీసుకోవడం వలన ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముందస్తు చర్యలలో భాగంగా ఈ వ్యాక్సిన్ పిల్లలకు ఇవ్వడం వలన రేపటి తరాలు బాగుంటాయని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలను భాగస్వాములను చేయడం జరుగుతుందని, జిల్లాలో 8 వేల 150 మంది పిల్లలకు వ్యాక్సిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగినదని, జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల మాతా శిశు ఆసుపత్రి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట్, చెన్నూర్ లలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని తెలిపారు. నస్పూర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా మైనారిటీ సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులు 30 మందికి వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని, విద్యార్థుల వివరాలు క్లబ్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కార్యక్రమం సంబంధిత గూడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు బాలాజీ, ఆర్ ఎం ఓ లు భీష్మ, శ్రీధర్, డిపిఓ ప్రశాంతి, ఆర్ఎస్ పద్మ, అల్లాడి శ్రీనివాస్, కాకిరాల వెంకటేశ్వర్లు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, స్థానిక కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీర వనితలను ఒక్కసారి స్మరించుకుందాం

### వారిత్యాగాలు వృధా పోవని చాటుదాం

**నేలకొండపల్లి మార్చి 8 మీడియా టుడే**

జనం గుండెల్లో చెరగని పోరు ముద్ర "నిన్నటి సాయుధ పోరాట అనుభవాలతో" నేడు రాజ్యాంగబద్ధంగా ప్రజా క్షేత్రంలోకి అడుగు పెడుతున్న మహిళా యోధలకు స్వాగతం.అమరుల త్యాగాలను స్మరించుకుందాం. వ్యవస్థ మార్పు కోసం నిస్వార్థంగా ప్రాణాలర్పించిన వీరవనితల త్యాగం నేటి తరానికి నిరంతర స్ఫూర్తి. మన దేశంలో 50 యేళ్లకు ఏండ్లకు పైగా సాయుధ మహిళలు అంతర్జాతీయ మహిళా దినాన్ని జరుపుకోవడం చూస్తూ వచ్చాం. కానీ,ఈ సంవత్సరం ఆ రకమైన వేడుకలు జరగడంగత సంవత్సరం 16 సెప్టెంబర్ నాడు సాయుధ పోరాట తాత్కాలిక విరమణ ప్రకటన వెలు వడిన తరువాతి నుండి నేటివరకు వరుసగా సాయుధ మావోయిస్టులు ఆయుధాలు విసి "ర్జిస్తునే వున్నారు. ఈ కాలమంతా ఆ వార్తల తోనే గడిచిపోతోంది. కానీ, ఐదు దశాబ్దాలకు -పైగా ఆ మార్గంలో ప్రజా సమస్యలపై పోరాడి అసువులు బాసిన వీర వనితలను ఈనాడు ఒక్కసారి స్మరించుకుందాం. వారి త్యాగాలు వృధా పోవని చాటుదాం. మావోయిస్టు విప్లవో ద్యమంలో అనేక మంది మహిళలు అత్యంత సాహసంగా, అంకితభావంతో పోరాడుతూ ప్రాణాలర్పించారు. ఒక్కరా, ఇద్దరా, వారి సంఖ్య వేలలోనే వుంటుంది. వారంతా పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారు. వారు స్త్రీ-పురుష సమానత్వం కోసం నిలిచారు. అది సాధించాలంటే, ఈ వ్యవస్థను సమూలంగా మార్చాలనీ వారు నడుం బిగించారు. మా వోయిస్టు విప్లవోద్యమంలో భాగంగా ఏర్పడిన మహిళా సంఘాలు పెద్ద ఎత్తున మహిళలను సంఘటితం చేశాయి. లాల్ గఢ్ నుండి దండకారణ్యం వరకు వేరు వేరు పేర్లతో వారు మహిళా సంఘాలను ఏర్పర్చారు. వారు ప్రజా సమస్యలపై ఏ పోరాటం చేపట్టినా, రాజ్య హింసకు వ్యతిరేకంగా నినదించినా, సామాజిక దురాచారాలపై పోరాడినా, పురుషులకు మించి మహిళలు ముందుండేవారనీ విడిగా చెప్పాల్సిన అవసరమే లేదు. గత సంవత్సర కాలంలో కామ్రేడ్స్ రేణుక, రాజే, కౌసల్య, వసంతి లాంటి అత్యంత అనుభవజ్ఞులైన వీరవనితలు పోరా టంలో అసువులు బాసారు.కామ్రేడ్స్ రూపీ లాంటి వాళ్లు కటకటాల పాలైనారు. కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగినవారితో సహ అనేక మంది నాయకత్వ మహిళలు ఆయుధాలు విసర్జించారు. ఎవరు ఏం చేసినా, వారంతా నిన్నటివరకు నిస్వార్థంగా ప్రజల కోసం, మహిళా విముక్తి కోసం పోరాడినవారే. వారం తా అభినందనీయులే. వారు దశాబ్దాల తరబడి విప్లవోద్యమ ప్రాంతాలలో అత్యంత అంకితభా వంతో ప్రజల మధ్య వుంటూ పని చేసి బోధిం చిన రాజకీయాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి.వారిని పోరాటాల వైపు తప్పక నడిఎ.స్తాయి. ప్రస్తుతం సమాజంలో మావోయిస్టుల లొంగుబాట్లపై తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. ఎందుకంటే, కళ్ల ముందు కనపడు తున్న వాస్తవాలు అవి. కానీ, కనపడని దృశ్యా లు ప్రజల హృదయాలలో, పల్లెల్లో, అడవులలో, పట్టణాలలో అనేకం రోజూ ఎదురవుతున్నాయి. ప్రజల మధ్య



మావోయిస్టులు వున్ననాడు, దళా లలో సాయుధ మహిళలు వున్ననాడు ప్రజలు ఎంతో ధైర్యంగా, ఉత్సాహంగా భరోసాతో వారి వద్దకు వెళ్లి తమ సమస్యలను చెప్పుకునేవారు. మహిళల గౌరవానికి ఎక్కడ భంగం వాటిల్లినా, వారిపై అత్యాచారాలు జరిగినా, వారి జీవితా లలో వారి ఇష్టానికి భిన్నంగా ఏది జరిగినా,వారికి అక్కలు వున్నారు. వారు వస్తారనే ధైర్యం వుండేది. సమస్య పరిష్కారం అవుతుందనే భరోసా వుండేది. కానీ, ఇప్పుడు వారు వారి మధ్య సాయుధంగా లేరు. అయితే, వారు నేర్పిన రాజకీ యాలు వున్నాయి. వారు చూపిన బాటలు వున్నాయి. అంతకు మించి ఇంకేం కావాలి? ప్రజల మధ్య ప్రస్తుతం మావోయిస్టులు సాయు ధంగా లేరనే చెప్పుకోవచ్చు. కానీ, బయటకు వచ్చిన మావోయిస్ధులంతా రాజ్యాంగ బద్ధంగా విశాల ప్రజల మధ్య నిలిచి వారి సమస్యలపై పోరాడుతామనీ మాట్లాడుతున్నారు. అది చాలామంచిది. పరిస్థితులు మారినప్పుడు, నిన్నటి పోరాటాలకుకాలం చెల్లినప్పుడుకొత్త పద్ధతు లలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటాలకు సిద్ధఎ "దదాన్ని స్వాగతించాలి. మావోయిస్టు మహిళలు గత పోరాటాల అనుభవాలతో ప్రజల మధ్యకు రావడం ఒక మంచి పరిణామమే.మనరాజ్యాంగం భారత పౌరులకు అనేక హామీ లను ఇచ్చింది. మహిళలు అనేక పోరాటాలు చేసి ఎన్నో చట్టాల రూపకల్పనకు చట్టసభలను అనివార్యం చేశారు. నిర్భయ చట్టం,పోస్కో చట్టం లాంటివి ప్రజా ఉద్యమాల నేపథ్యంలోవచ్చిన విషయం తెలిసిందే. కొన్ని రాష్ట్రాలలో రైతులకు ఇచ్చే పట్టాలు సైతం స్త్రీ-పురుషుల ఉమ్మడి పేర్లతో ఇవ్వాలనీ ప్రభుత్వాలు నిర్ణయిం చడం వెనుక మహిళల సంఘటిత శక్తే కారణం. ఈరోజు మన దేశంలో అంగన్ వాడీ లు, బాల్వాడీలు, టీచర్లు, కానిస్టేబుళ్లు ఇలా అన్ని రకాల ఉద్యోగాలలో మహిళా శక్తి పెరుగు తోంది. అడవుల నుండి పట్టణాలకు వలస వెళుతున్న శ్రామిక శక్తిలో మహిళు గణనీయ మైన సంఖ్యలోనే వుంటున్నారు. అడవుల్లో, పల్లెల్లో అణగారిన జీవితాలలో మహిళలు ఎదు ర్కొంటున్న సమస్యలు కోకొల్లలు, వారి కోసం ఓటుక...

# నాగారం శిల్ప నగర్ లో 99 రోజుల క్లీనింగ్ కార్యక్రమం ప్రారంభం




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: నాగారం మార్చ్ 08**

ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం శిల్పా నగర్ లో ఆదివారం ఏర్పాటు చేసిన 99 రోజుల క్లీనింగ్ ప్రోగ్రాం ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ 99 రోజుల క్లీనింగ్ ప్రోగ్రాంలో పారిశుద్ధ నిర్మాణం, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు స్థానిక ప్రజలకు ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కాలనీ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి శుభ్రత, పౌరుల బాధ్యత ఎంతో ముఖ్యమన్నారు. ఈ 99 రోజుల క్లీనింగ్ ప్రోగ్రాంలో నిరంతరం పారిశుద్ధ నిర్మాణంతో పాటు చెత్తను తొలగించడం, మురికి కాలువల పరిశుభ్రం చేయడం, సమగ్ర పారిశుద్య పరిస్థితులను మెరుగుపరచడం వంటి కార్యక్రమాలను చేపడతామన్నారు. విజన్ దృష్టిలో భాగంగా నాగారం శిల్పానగర్ ఒక ఆదర్శ వంతంగా శుభ్రమైన కాలనీగా తీర్చిదిద్ది ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా చేస్తామన్నారు. కాలనీలో స్థానిక ప్రజలతో, నాయకులతో అధికారులు కలిసి శాశ్వత పారిశుద్ధాన్ని నిర్మించే ఈ కార్యక్రమం ఒక లక్షమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగా హరిబాబు గణపురం కొండల్ రెడ్డి, చిన్నం రాజు, సతీష్ గౌడ్, తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శిల్పా నగర్ కాలనీ సభ్యులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.

# ఈనెల 15న జరిగే ప్రజానాట్యమండలి జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయండి

**ప్రజానాట్యమండలి సూర్యపేట జిల్లా 3వ మహాసభలు విజయవంతం చేయాలని**

**ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూర రాంబాబు పిలుపునిచ్చారు**



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 8 కోదాడ (మునగాల)**

ఆదివారం మునగాల మండలం కలకవ గ్రామంలో మహాసభల కరపత్రాన్ని ఆయన విడుదల చేసినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజానాట్యమండలి 83 ఏళ్లుగా తన ఆటపాట మాటల ద్వారా ప్రజలను చైతన్య కల్పిస్తూ రైతులు, వ్యవసాయ కార్మికులు,కార్మికులు కూలీలు విద్యార్థులు విభజనలు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు ఈ మహాసభలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు, యాదగిరి, హాజరవుతున్నారని చెప్పారు కావున కవులు కళాకారులు జానపద మరియు వృత్తి కళాకారులు భక్తి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కలకవ గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, ప్రజానాట్యమండలి డివిజన్ కమిటీ సభ్యులు నెమ్మది మనోజ్, యశోద, వెంకటరమణ, లక్ష్మి, రాంబాయి, నాగమణి, బందు, శీను, అనంత కోటి, తదితరులు పాల్గొన్నారు

# నూతన కార్యవర్గానికి సన్మానం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 8:**

రాయికల్ పట్టణంలో జమాతే ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ నూతన పాలకవర్గానికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జమాతే ఇస్లామిక్ హింద్ రూపొందించిన రంజాన్ మాసం గేటు రాయి పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్, రాకేష్ నాయక్, పురె శ్రీధర్, నాయకులు తురగ శ్రీధర్,బత్తిని నాగరాజు, తోపారపు సురేష్, కునారపు భూమేష్, అడ్వకేట్ మచ్చ శేఖర్, జమాతే ఇస్లామిక్ హింద్ అధ్యక్షులు షంషేర్, కార్యదర్శి మహమ్మద్ నయీమ్, కోరుట్ల శాఖ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాజ్ ఖాన్, ఇంతియాజ్, మున్ను, సోహెల్, ఆరిఫ్ ఖాన్, అబ్దుల్ ఖదీర్, నయీమ్, ముజాఫర్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం.



**వలిగొండ మార్చ్ 8 మీడియా టుడే**

మండల పరిధిలోని మాందాపురం గ్రామములో అంగరంగ వైభావంగా 18,వార్షికోత్సవంలో భాగంగా డప్పుచాపుల్లతో మహిళాకోలాటలతో వేద పండితుల వేదమంత్రాలతో దేవాలయ నిర్మాణ దాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి యూఎస్ఏ సోలిపురం వెంకటరెడ్డి డాక్టర్ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మరియు మాజీ జెడ్పిటిసి కుసాంగి రాములు గ్రామం పంచాయతీ పాలకమండలి సమక్షంలో.శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ ఆంజనేయ స్వామి నవగ్రహ నాగేంద్ర స్వామి ఆలయ సముదాయంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినారు. స్వామివారికి పట్టు వస్త్రాలు గుడి నిర్మాణ దాతలు సోలిపురం వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు సమర్పించినారు.అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించినారు. సోలిపురం బంధుమిత్రులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి రాంరెడ్డి ఉపేందర్ రెడ్డి జిల్లా నాయకులు వాకిటి అనంతరెడ్డి పాల్గొన్నారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు అలాగే మీడియాతో గ్రామ పెద్దలు మాట్లాడుతూ.20 వార్షికోత్సవంలో శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామిని ఆహ్వానిస్తామని, స్థలం ఏర్పాటు చేసి శివపార్వతుల గుడి నిర్మాణం చేపడతామని, మీడియా మిత్రులకు తెలియజేశారు.

# పోలీస్ స్టేషన్లో ఘనంగామహిళా దినోత్సవ వేడుకలు

**మహిళా కానిస్టేబుల్ ఎస్ రమాదేవిని సన్మానించిన ఎస్ ఐ పి సంతోష్**




**నేలకొండపల్లి మార్చి 8 మీడియా టుడే**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేలకొండపల్లిలోని పోలీస్ స్టేషన్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎస్ రమాదేవిని. సబ్ ఇన్స్పెక్టర్ పి సంతోష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ప్రతి రంగంలో ఆర్థిక , వైద్య, సైనిక రంగాలలో ఎంతో ప్రతిభను కనపరుస్తు పురుషులతో సమానంగా మహిళలుబాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆయన కొనియాడారు. మహిళ కుటుంబ బాధ్యతలతో పాటు అన్ని రంగాలలోరాణిస్తుందని. స్త్రీ శక్తి సామర్థ్యాలను సంతోష్ ప్రశంసించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, మహిళల భద్రత పట్ల పోలీస్ ముందు ఉంటదని ఆయన చెప్పారు, ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏఎస్ఐ లతీపు, హెచ్ సి హనుమంతరావు, కానిస్టేబుల్స్ కృష్ణ, శ్రీనివాసరావు, సైదులు,హరి, రాజేష్, చరణ్. సింగ్. శీను, శ్రీనివాస్ రావు, ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

# “స్త్రీల శ్రమను గుర్తించడం-సామాజిక బాధ్యత”

**సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. బంగారు నాగమణి**

**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 8 కోదాడ (మునగాల)**

మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్వయం ఉపాధి పొందే విధంగా మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణను ఈరోజు ప్రారంభించడం జరిగింది ముందుగా. కుట్టు శిక్షణ కేంద్రాన్ని. సర్పంచ్ చేతుల మీదుగా ప్రారబించి. తదుపరి. గ్రామానికి చెందిన. మహిళా వార్డ్ సభ్యులు పచ్చిపాల అశ్విని రేవూరి కళ్యాణి సామాజిక విశ్లేషకురాలు బంగారు నాగమణి. పారిశుద్ధ్య కార్మికురాలు. కిన్నెర కౌసల్య. కుట్టు శిక్షణ నిర్వాహకులు. రేణుక . వాణిలను సర్పంచ్ ఆధ్వర్యంలో. ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. మహిళా సాధికారత సాధించాలంటే. ప్రతి మహిళా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని. అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని. ముఖ్యంగా. మహిళా ఆరోగ్య భద్రత. వారి సంక్షేమం కోసం. ఇప్పటికే. వివిధ రకాల ఉచిత మెగా వైద్యశిబిరాలు. ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని. అలాగే. ఈ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమానికి. 60 మంది మహిళలు పేర్లు నమోదు చేసుకున్నారు అని. ఈ కార్యక్రమం. మూడు నెలల పాటు కొనసాగుతుందని. ప్రతి. మహిళా. ఈ శిక్షణ కార్యక్రమాన్ని. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కుట్టు శిక్షణ కార్యక్రమం. సూర్యాపేట లయన్స్ క్లబ్ వారి సహకారంతో జరుగుతుంది అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సామాజిక విశ్లేషకులు, సేవకురాలు బంగారు నాగమణి పాల్గొని ఆమె మాట్లాడుతూ... కష్టం వస్తే ముందు నిలబడేది స్త్రీ అని, బాధ వస్తే భరించేది స్త్రీ అని నిరంతరం ఎప్పుడు శ్రమిస్తూ కొంచెం కూడా ఖాళీగా ఉండని మహోన్నతమైన వ్యక్తి స్త్రీ అని ఆమె అన్నారు. మగవారితో పాటుగా



ఆడవారి శ్రమకు తగిన గుర్తింపు లభించినప్పుడే సమాజం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని, స్త్రీల యొక్క సహాయం, శ్రమ లేకుండా సమాజం కానీ, కుటుంబం కానీ ముందుకెళ్లలేదని... ఎప్పుడూ స్త్రీ ఇంటా కానీ, బయట కానీ ఖాళీగా ఉండకుండా ఒళ్లంతా చేతులు చేసుకొని పనిచేసే కాళీకామాత అని ఆమె అన్నారు. కేవలం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను పొగిడితే సరిపోదని ఆమె అన్నారు. మరో వక్త పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం “కీర్తి పురస్కార గ్రహీత”, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...ఈ మహిళా దినోత్సవాన్ని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ఆడవారి శ్రమను, వారి స్వాతంత్ర్యాన్ని, ఆత్మ అభిమానాన్ని, సమానత్వపు భావాలను అందరూ గౌరవిస్తూ... సమీక్షించుకోవాలని, స్త్రీ కుటుంబ వ్యవస్థకు మూల స్తంభం లాంటిదని, దేశ సంస్కృతిని, సమాజ సాంప్రదాయాలను కాపాడుతూ గౌరవం తీసుకొచ్చేదని అన్నారు. తెర వెనుక ఉన్న పితృస్వామ్య వ్యవస్థ అంతమై, స్త్రీ పురుషులు ఇరువురు సమానమే అన్న ఆలోచన అందరిలో కలగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ లెక్చరర్ తోట కిరణ్. కేసగాని వెంకన్న. వినోద్. శ్రీను. మనోజ్. నారయ్య వీరాస్వామి. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# లతా సైనిక్ నవోదయ పాఠశాల లో వార్షిక దినోత్సవ వేడుకలు




**మందమర్రి / మీడియా టుడే మార్చ్ 8 2026:**

మందమర్రి లోని లత ఇన్స్టిట్యూట్ ఆఫ్ నవోదయ సైనిక్ పాఠశాలలో వార్షిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఇందులో మందమర్రి మండల ఇన్చార్జ్ విద్యాధికారి రాథోడ్ రమేష్ డాక్టర్ కవిత జై సైకాలజిస్ట్ అజయ్లుగా ముఖ్యంగా అతిథులుగా పాల్గొన్నారు.మహిళా దినోత్సవం గ్రాడ్యుయేషన్ వార్షిక దినోత్సవ వేడుకలలో యూకేజీ విద్యార్థులు 50 మంది పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను సంబరంగా నిర్వహించుకున్నారు రాష్ట్రీయ మిలిటరీ స్కూల్లో నిర్వహించిన పరీక్షలో 150 కి గాను 138 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంకును పొందాడు గౌరవ్ అను విద్యార్థి 300 మార్కులకు గాను 274 సాధించి ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ నందు స్థానం సంపాదించి రాష్ట్రస్థాయిలో 16వ ర్యాంకును ఆల్ ఇండియా ఒక వెయ్యి 84 ర్యాంకును సాధించినందుకుగాను మండల విద్యాధికారి వారిని అవార్డుతో సత్కరించారు 2025 26 సంవత్సరానికి గాను సైనిక పరీక్షలు లత ఇనిస్టిట్యూట్ పాఠశాల 35 మందికి గాను 22 మంది విద్యార్థులు 210 సీట్లు సాధించి విజయ డంక మ్రోగించారని పాఠశాల ప్రిన్సిపాల్ కే లత ఆనందంగా తెలిపారు అనంతరం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చదవలేకపోతున్నాననే ఆవేదనతో విద్యార్థి ఆత్మహత్య





**మందమర్రి మీడియా టుడే మార్చ్ 8 2026:**

మందమర్రి పట్టణంలోని సీఎస్పీ రోడ్డుకు చెందిన ఒక విద్యార్థి, పదో తరగతి పరీక్షల ఒత్తిడి , తాను సరిగ్గా చదవలేకపోతున్నాననే ఆవేదనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

**సంఘటన వివరాలు:** పోలీసులు , కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. క్యాతన సత్యనారాయణ కుమారుడు క్యాతన్ తనై(16), సింగరేణి హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. ప్రస్తుతం వార్షిక పరీక్షలు దగ్గరపడుతుండటంతో అజయ్ తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యాడు. ఎంత చదివినా తనకు మార్కులు రావేమోనని, కేవలం పాస్ మార్కులు మాత్రమే వస్తాయేమోనని గత కొద్ది రోజులుగా తన తల్లిదండ్రుల వద్ద ఆవేదన వ్యక్తం చేసేవాడు.ఆదివారం తెల్లవారుజామున సుమారు 05 గంటల 48 ని. కు తండ్రి సత్యనారాయణ తనై ని నిద్రలేపి చదువుకోమని చెప్పి వెళ్లారు. అయితే, సుమారు 06:45 గంటల సమయంలో కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూడగా, ఇంటి ముందున్న రేకుల షెడ్డు ఇనుప పైపుకు తనై నైలాన్ తాడుతో ఉరివేసుకుని కనిపించాడు. హుటాహుటిన కిందకు దించి చూడగా అప్పటికే తనై మృతి చెంది ఉన్నాడు.సూసైడ్ నోట్ లభ్యం:సంఘటన స్థలంలో ఒక సూసైడ్ నోట్ (చిత్తు కాగితం) లభ్యమైంది. అందులో “సారీ మమ్మీ, ఐ లవ్ యు డాడీ, సారీ శ్రీనిధి” అని రాసి ఉంది. చదువు విషయంలో పడుతున్న మానసిక ఆందోళన వల్లే తన కుమారుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని తండ్రి సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పిచ్చి మొక్కల తొలగింపు



**రాయికల్-మీడియా టుడే-మార్చి 8:**
రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులో ఆదివారం ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తడి పొడి చెత్త వేరు వేరుగా చేసే కార్యక్రమం, ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా డ్రెయిన్ల పూడికతీత, పిచ్చి మొక్కల తొలగింపు, వార్డులోని రోడ్లు శుభ్రం చేయుట వంటి పనులు చేశారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్, మున్సిపల్ కమీషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్ తోపారపు ప్రశాంతి, మెప్మా ఆర్పిలు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అల్లీపూర్ లో**
మండలంలోని అల్లీపూర్ 8వ వార్డ్ లో ఎంపిడిఓ చిరంజీవి తడి-పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పారిశుధ్య పనులను పరిశీలించి, ఇంటి వద్దే చెత్తను వేరు చేయడం వల్ల గ్రామ పారిశుధ్యం మెరుగుపడుతుందని, వ్యాధులు రాకుండా ఉంటుందని వివరించారు. సర్పంచ్ గౌతమి వెంకటేష్, కార్యదర్శి శ్రీహరి, వార్డు సభ్యులు అనుమల్ల రాజ్ కుమార్, కారోబార్ రాజేందర్, ఆశా వర్కర్ కవిత తదితరులున్నారు.

### రెస్టారెంట్ షాపుల నిర్వహకుల పై
# కఠిన చర్యలు తీసుకోవాలి
### సామాన్య.బాధ్యుడు




రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : అనుమతి లేకుండా అక్రమంగా రెస్టారెంట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ,బెజ్జంకి ఎస్ఐ సౌజన్య ఎన్నో సార్లు హెచ్చరించారు. ఎస్ ఆర్ ఆర్. రెస్టారెంట్ లో ఎలాంటి పర్మిషన్ లేకుండా ఎలా సిటింగ్ పెట్టి మద్యం తాగి పిస్తున్నారు ఈ విషయం ఎస్ఐ సౌజన్య కు తెలువాలి అని గుస గుసలు అడుచున్న వివిధ గ్రామాల ప్రజలు, సిటింగ్ రూంలో చిన్న చిన్న గొడవలు జరుగుతే ఎస్ ఆర్ ఆర్ రెస్టారెంట్ యాజమాని గొడవకుదిగి త్రాగే వారిని కొట్టడం జరుగు చున్నాది నీవు ఎవరికి చెప్పుకుంటావు చెప్పుకో అని అని నాన రకాల బూతులు తిడుతూ వెళ్లకొట్టడం జరగడం ఎంతవరకు కరెక్ట్ అని బెజ్జంకి ఎస్ఐ గారికి తెలువాలి ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఎస్ ఆర్ ఆర్, రెస్టారెంట్ యాజమాని పైన కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు

## వీర కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

( మీడియా టుడే గరిడేపల్లి )




ఈరోజు మండల మహిళా సమాఖ్య (సెర్ప్ ) కార్యాలయం లో సమాఖ్య అధ్యక్షురాలు వీర కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగింది, మండల సమాఖ్య ఓబీ మరియుఈసీ మెంబెర్స్ సమావేశం పెట్టి ఈ మహిళా దినోత్సవ సందర్బంగా కేట్ మరియు ఈ సమావేశం వచ్చిన వివిధ గ్రామ సంఘబంధం అధ్యక్షురాలకు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఏపీఎం అజయ్ నాయక్, సీసీలు సైదులు, సుజాత, కోశాధికారి ఎస్.కె . రజియా, కార్యదర్శి గంగమ్మ, దుర్గ, కవిత, స్వరూప, బులక్ష్మి, వెంకటమ్మ, లక్ష్మి, రాధికా మరియు వివిధ గ్రామ లీడర్ లు పాల్గొన్నారు,


## పిడిఎఫ్ బియ్యం పట్టివేతపై అయోమయం -అధికారులలో ద్వంద వైఖరి

**రాయికల్-మీడియా టుడే-మార్చి 8:**



రాయికల్ పట్టణంలో సివిల్ అధికారులు పిడిఎఫ్ బియ్యం ఆదివారం పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని ఒక రేషన్ డీలర్ సంరక్షణలో డంప్ చేశారు. ఈ విషయంపై పాత్రికేయులు పోలీసులను సంప్రదించగా సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నట్లు తెలుపగా... దీనిపై సివిల్ సప్లై అధికారులను సంప్రదించగా సమాచారం అందించేందుకు నిరాకరించారు.బియ్యం పట్టుకు న్నారని పోలీస్ లు చెప్పిన..సివిల్ సప్లై అధికారులు దాచివుచడం లో మతలబు ఎంటో అధికారులకే తెలియలని పలువురు చర్చించుకుంటున్నారు.

## వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ ప్రణవ్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 08:**
హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్,జమ్మికుంట,హుజురాబాద్ మండలాల్లో పలు శుభకార్యాల్లో పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని,కౌన్సిలర్లు,పలు గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు,జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు,దేవాలయ చైర్మెన్ లు,పట్టణ అధ్యక్షులు,డైరక్టర్లు,మండల అధ్యక్షులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వర దేవాలయ నూతన ఆలయ కమిటీ ఎన్నిక

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 08 :**
చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నూతన ఆలయ. కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేల్పుల కొమురయ్య, ప్రధానకార్యదర్శి గా గన్ను లింగా రెడ్డి , ఉపాధ్యక్షులు గా గుర్రాల సత్యనారాయణ రెడ్డి, గన్ను దేవేందర్ రెడ్డి, రామగిరి శ్రీనివాస్, కార్యదర్శి గా పిట్టల శ్రీనివాస్, కోశాధికారిగా గర్రెపెల్లి సంజీవ్, సహయ కార్యదర్శులుగా శుగా బండారి శంకర్,తౌటు మల్లేశం, కట్ల సంపత్, సంయుక్త కార్యదర్శులు తౌటు లచ్చయ్య, దుర్గం గంగాధర్, గుండ రామస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. సమావేశంలో సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటీసి లు గ్యాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలి

### ఎస్ఐ సిరిసిల్ల అశోక్




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 08**
సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్, సర్పంచ్ మామిడి రాజులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్ లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు అయినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఆకాశంలో, అవనిలో సగభాగమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలను మహిళలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు జిల్లా కలెక్టర్ మొదలుకొని రాష్ట్రపతి వరకు నేడు దేశంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. అందరూ రెండు చేతులతో పని చేస్తే నేడు మహిళలు ఆరు చేతులతో పనిచేస్తూ ఆదిపరాశక్తులుగా గుర్తింపు పొందారన్నారు. మహిళలపై ప్రభుత్వాలకు నమ్మకం బాగా ఏర్పడడం వల్లనే ఎంత కావాలన్నా మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నాయన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు క్రీడలలోను మహిళలు రాణించడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్న తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవడం వారి సహనానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. తొలుత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయినీలు సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, స్వాతి, శ్రీనివాస్, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి, రాజులతోపాటు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# మా భూమి జోలికి రావద్దు

### మాకు న్యాయం చేయండి - గట్టుసింగారం రైతు లోడిగా వెంకటనారాయణ ఆవేదన

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**




ఖమ్మం : వారసత్వంగా వాటాగా వచ్చిన వ్యవసాయ భూమి విషయంలో మాకు న్యాయం చేయాలని, పంపకాల్లో వచ్చిన వాటా భూమి జోలికి రావద్దని కూసుమంచి మండలంలోని గట్టుసింగారం రైతు లోడిగా వెంకటనారాయణ ఈ సందర్భంగా రెవిన్యూ, పోలీస్ అధికారులను వేడుకున్నారు. కూసుమంచి మండలం గట్టసింగారం గ్రామానికి చెందిన రైతు లోడిగా వెంకటనారాయణ కృష్ణవేణి దంపతులు, వారి ఇద్దరు పిల్లలతో కలిసి ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు. మా అన్న లోడిగా వెంకన్నకు కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట 2.12 కుంటలు, గట్టు సింగారం 1.10 కుంటలు రెవిన్యూ గ్రామాలలో తన వాటా వ్యవసాయ భూమి ఉందన్నారు.. తమ్ముడైన నాకు గట్టు సింగారం రెవెన్యూ విలేజ్ లో 3.04 కుంటలు, జుజ్జులరావుపేట రెవిన్యూ విలేజ్లో 27 కుంటాల వ్యవసాయ భూమి ఉందన్నారు. ఈ రకంగా మా పెద్దలు వారసత్వంగా వచ్చిన భూమిని పంచి ఇచ్చారని తెలిపారు. 2020 సంవత్సరం నుంచి మా అన్న లోడిగా వెంకన్న నా వాటాకు వచ్చిన వ్యవసాయ భూమిలో తనకు వాటా ఉందంటూ గొడవ చేస్తూ ఏ పంట వేసిన నాశనం చేస్తూ చికాకు చేస్తున్నాడు. శుక్రవారం రోజు మా చేనుకు రక్షణగా మేము ఫెన్సింగ్ ఏర్పాటు చేశాము. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా శుక్రవారం రాత్రి సమయంలో చేనుకు వేసిన ఫెన్సింగ్ ధ్వంసం చేశారు. ఫెన్సింగ్ ధ్వంసం చేసిన దాంట్లో లోడిగా వెంకన్న (తండ్రి లింగయ్య), లొడిగా వెంకన్న (తండ్రి సైదులు), అతను భార్య లింగమ్మ, గార్ల బయ్యారం పోలీస్ స్టేషన్ సిఐగా పనిచేస్తున్న మా బాబాయ్ కొడుకు తమ్ముడు వరస లొడిగా రవీందర్ తల్లి లోడిగ రవణమ్మ ప్రమేయం ఉన్నట్లు తెలిపారు. ఇది అనుమానమే కాదని, నష్టం కలిగించే పనులు వీరే చేస్తారని మాకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ఈనెల నాలుగో తేదీన గురువారం రోజున లోడిగా వెంకన్న (తండ్రి లింగయ్య), భార్య రమాదేవి ఫోన్ చేసి మమ్మల్ని ఫెన్సింగ్ ఏర్పాటు ఎలా చేస్తారు అంటూ ఫెన్సింగ్ తొలగిస్తాం.. ధ్వంసం చేస్తామంటూ బెదిరించారు. ఈ విషయంపై వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయాల్లో నేను కోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు నాకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. పోలీస్ ప్రొటెక్షన్ కూడా ఉంది. ఇన్ని ఉన్నా కూడా మమ్మల్ని ఇబ్బంది పెట్టేలా మా అన్న లోడిగా వెంకన్న, అనుచరులతో కలిసి నన్ను నా కుటుంబాన్ని ఇబ్బంది పాలు చేస్తున్నారుని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంలో రెవిన్యూ, పోలీస్ అధికారులను కలిసిన కూడా సరిగ్గా స్పందించడం లేదు. కూసుమంచి పోలీస్ స్టేషన్కు వెళ్లి కేసు పెడితే పట్టించుకున్న దాఖలాలు లేవని, పోలీస్ వారి చర్యలు అవతల వారికే అనుకూలంగా ఉండేలా వ్యవహరిస్తూ నాలాంటి రైతుకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. రెవిన్యూ అధికారుల దగ్గరికి వెళ్లి సర్వే చేయమన్నా, హద్దులు పెట్టమన్నా కూడా పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ అనుదీప్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాకు న్యాయం జరిగేలా, మా వ్యవసాయ భూమి జూలక ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని గట్టుసింగారం రైతు లోడిగా వెంకటనారాయణ, కృష్ణవేణి దంపతులు, వారి పిల్లలు వర్షిత్, ఉత్తేజ్ సాయి ఖమ్మం ప్రెస్ మీట్ ద్వారా కన్నీళ్ళతో వేడుకున్నారు.

మీడియా టుడే

సోమవారం, మార్చి 9, 2026

## నిర్మలమ్మకు కనిపించని ప్రజా జీవిత వాస్తవాలు

ఈ నెల 1న లోక్‌సభలో 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తరువాత ఆ వార్షిక పద్దుపై ప్రభుత్వ ప్రతినిధులు, సంపాదకీయ రచయితలు, ఆర్థిక వ్యవహారాలపై వ్యాఖ్యాతలు, పాత్రికేయులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ 'జాగరూకత' అనే పదాన్ని, 'ఉన్న స్థితిని చెదరగొట్టి తలకిందులు చేయవద్దు' (డోంట్ రాక్ ది బోట్) అనే పదబంధాన్ని ఉపయోగించారు. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను ఆర్థిక సర్వే 2025--26 గుర్తించింది; అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన సుంకాల సమరం భారత్ సరుకులపై విధించిన 50శాతం సుంకాలను 18శాతానికి తగ్గించనున్నట్టు ప్రకటించినప్పటికీ ఆ 'తగ్గింపు'నకు షరతులు ఉన్నట్టుగా కనిపిస్తోంది. భారత్‌కు అమెరికన్ ఎగుమతులపై నయాపైసా సుంకం విధించకపోవడం, సుంకాలేతర అవరోధాలను పూర్తిగా తొలగించడం, 50,000 కోట్ల డాలర్ల విలువైన అమెరికన్ ఉత్పత్తులను కొనుగోలు చేయడం మొదలైనవి. ఇంకా ఇతర షరతులు ఉండవచ్చు. అయితే ఈ షరతులను పాటించడం భారత్‌కు సాధ్యం కాకపోవచ్చు. దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావలసిన స్థాయిలో రావడం లేదు. విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపుదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. నగదు సమృద్ధిగా ఉన్న భారతీయ వ్యాపారవేత్తలు మదుపు చేసేందుకు సంకోచిస్తున్నారు. పర్యవసానంగా 'స్థూల స్థిర మూలధన సంచయం' భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 30శాతంగా మాత్రమే ఉండిపోయింది. నామమాత్ర జీడీపీ వృద్ధిరేటు అసంతృప్తికరంగా ఉన్నది. జాతీయ గణాంకాల సంస్థ (ఎన్ఎస్ఓ) అనుసరించిన గణన పద్ధతులు, జాతీయ ఖాతాలపై అంతర్జాతీయ సంస్థల సందేహాలతో యథార్థ జీడీపీ వృద్ధిరేట్లపై అనుమానపు నీడలు కమ్ముకున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ నిజ స్థితిగతులను అంచనా వేసేందుకు నామమాత్ర జీడీపీ ఒక మంచి సూచకం. ఇది 2023--24, 2024--25, 2025--26 ఆర్థిక సంవత్సరాలలో వరుసగా 12శాతం, 9.8శాతం, 8శాతం మేరకు పెరిగింది. ఏమైనా వృద్ధి వేగాన్ని కోల్పోతోంది సుమా! నిరుద్యోగిత పెరిగిపోయింది. జూన్ 2025లో యువజనుల నిరుద్యోగిత రేటు 15శాతంగా ఉన్నది. దేశ శ్రామిక జనవాళిలో 21.7శాతం మంది మాత్రమే క్రమబద్ధమైన వేతన ఉద్యోగాలలో ఉన్నారు. లక్షలాది యువతీ యువకులు నిరుద్యోగులుగా ఉన్నారు. ఈ నిరుద్యోగులు స్వయం ఉపాధి వైపునకు మళ్లుతున్నట్టు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. తయారీ రంగంలో అగ్రగామి కాకుండా ఏ దేశమూ మధ్య ఆదాయ దేశంగా రూపొందదు. భారతదేశ జీడీపీలో తయారీరంగం వాటా గత పది సంవత్సరాలుగా 15 లేదా 16 శాతంగా మాత్రమే ఉంటోంది. పీఎల్ఐ, ఇతర పథకాలు ఉద్యోగాలను సృష్టించడంలో విఫలమయ్యాయి; ద్రవ్య సమీకరణ బాధాకరంగా మందగించింది. ద్రవ్యలోటు 2025--26లో 4.4 శాతం నుంచి 2026--27లో 4.3శాతానికి తగ్గనున్నది. రెవెన్యూ లోటు 1.5శాతంగా ఉండిపోనున్నది. ఎఫ్ఆర్‌బీఎమ్ లక్ష్యాలను చేరుకునేందుకు 12 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పట్టవచ్చు. అందుకు మనం భారీ మూల్యమే చెల్లించనున్నాము. ప్రభుత్వ ఆర్థిక సలహాదారు, ఆర్థిక సర్వే మొదటి అధ్యాయంలోనే 'జాగ్రత్తగా ఉండాలి. అయితే నిరాశావాదం అవసరం లేదు' అని సూచించారు. ఈ ఆశావహ దృక్పథమే ఆ నివేదిక అంతటా కనిపించింది. మరో అధ్యాయంలో ప్రభుత్వం విశ్వసనీయమైన పద్ధతుల ద్వారా ప్రభుత్వ రుణాలను తగ్గించుకోవాలని, జీడీపీ--రుణాల నిష్పత్తిని కూడా బాగా తగ్గించుకోవాలని సూచించారు. పట్టణీకరణ విషయంలో మెట్రోపాలిటన్ పాలనా వ్యవస్థలను పటిష్ఠపరచాలని, సమృద్ధిగా నిధుల కేటాయింపులతో నగరాలకు ఆర్థిక సాధికారత కల్పించాలని పేర్కొన్నారు. పట్టణీకరణ విషయంలో ఆయన దృక్పథం సాహసోపేతంగా ఉందని చెప్పవచ్చు. 2025--26 ఆర్థిక సంవత్సరపు పన్నుల జూదం విఫలమయింది. గత ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ నుంచి డివిడెండ్ రూపంలో ఉదారంగా అందిన దాదాపు రూ.3,04,000 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో అంకెలు ఘనంగా కనిపించేందుకు దోహదం చేశాయి. అంతకు ముందు రెండు ఆర్థిక సంవత్సరాలలో ఆర్బీఐ నుంచి ప్రభుత్వానికి డివిడెండ్‌గా వరుసగా రూ.2,10,874 కోట్లు, రూ.2,68,590 కోట్లు సమకూరాయి. యూపీఏ ప్రభుత్వాల హయాం (2004--14)లో రిజర్వ్ బ్యాంక్ నుంచి ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో సమకూరిన గరిష్ఠ మొత్తం (2013-14లో) రూ.52,679 కోట్లు. తన ప్రధాన సలహాదారు రూపొందించిన ఆర్థిక సర్వేకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిస్పందన అస్పష్టంగా ఉన్నది. తన 85 నిమిషాల బడ్జెట్ ప్రసంగంలో దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతుల గురించిగానీ, సుంకాలు, నిర్బంధ వాణిజ్య ఒప్పందాల రూపేణా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ చేస్తోన్న ద్విముఖ దాడి గురించి ఆమె ఎటువంటి వ్యాఖ్య చేయలేదు! అంతకంతకూ మహాశక్తిమంతమవుతోన్న చైనా ఆర్థిక వ్యవస్థ గురించిగానీ, ఆర్థిక వ్యవహారాలపై మెరుగైన అవగాహన ఉన్నవారు బడ్జెట్ నుంచి ఆశిస్తున్న విషయాలపైగానీ ఆమె ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఆర్థిక మంత్రిగానీ, ప్రభుత్వంగానీ ఆర్థిక సర్వేను లెక్కలోకే తీసుకోలేదు-- ఇది నేను ఉదారంగా చేస్తున్న విమర్శ. 'మనం సౌర వ్యవస్థలోని ఒక గ్రహవాసులమని ప్రస్తుత పాలకులు భావించడం లేదు' అనేది నేను నిర్దయగా చేసే విమర్శ. మందగించిన వృద్ధిరేటు, పేదరికం, పెరుగుతున్న అసమానతలు, పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం, సంక్షేమంపై నిర్లక్ష్యం, రూపాయి విలువ తగ్గుదల మౌలిక సదుపాయాలు, అత్యవసర సేవల విషయంలో గిరాకీ, సరఫరాల మధ్య అంతరాలతో దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అనుసరించనున్న విధానాలు ఏమిటో ఆర్థికమంత్రి తన ప్రసంగంలో వెల్లడించకపోవడం నన్ను నిర్ఘాంతపరిచింది. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగాన్ని ఆర్థికరంగ నిపుణులు తీవ్రంగా విమర్శించారు. భారత్-- ప్రపంచ నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని చెప్పుకుంటూ ప్రభుత్వం తనను తాను అభినందించుకోవడాన్ని డాక్టర్ సూర్జిత్ భల్లా ఎగతాళి చేశారు. వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడాన్ని డాక్టర్ అశోక్ గులాటి గర్హించారు. ఆర్థికమంత్రి తన ప్రసంగంలో అనేక పథకాలు, కార్యక్రమాలు, మిషన్‌లు, సంస్థలు, చొరవలు, ఫండ్స్, కమిటీలను ప్రస్తావించారు.

# మత జాతీయవాదం భారత్‌కు మేలు చేసేనా?

'పాకిస్థాన్ తన ముస్లిమేతర పౌరులను ఎంతగా దురవస్థలకు గురి చేసినా మనం మన మైనారిటీ మతస్థులపట్ల నాగరీక రీతిలో వ్యవహరించాలి. మన అల్పసంఖ్యాక వర్గాలకు పూర్తి భద్రత కల్పించి, ఒక ప్రజాస్వామిక రాజ్యంలో పౌరులకు ఉండే హక్కులు అన్నిటినీ మన ముస్లిం మైనారిటీలకు ఇవ్వాలి'-- 1947 అక్టోబర్ 15న ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించిన మాటలవి. లౌకికవాదం, మైనారిటీలకు సమానహక్కుల విషయంలో నెహ్రూ నిబద్ధతకు కాంగ్రెస్ పార్టీలోనే సంపూర్ణ ఆమోదం లేదు. స్వతంత్ర భారతదేశ తొలి సంవత్సరాలలోనూ, ఆ తరువాత తన జీవిత పర్యంతం కాంగ్రెస్‌లోనూ, విశాల భారతీయ సమాజంలోనూ మితవాద హిందూ శక్తుల ప్రభావాన్ని సమర్థంగా ప్రతిఘటించేందుకు ప్రధాని నెహ్రూ నిరంతరం కృషి చేశారు. ఆయన మరణానంతర దశాబ్దాలలో మాత్రమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, భారతీయ జనసంఘ్, ఈ పార్టీ ప్రస్తుత అవతారమైన భారతీయ జనతా పార్టీ తమ ప్రభావ ప్రాబల్యాలను పెంచుకున్నాయి. దేశ విభజన అనంతరం భారత్ లౌకికవాద రాజ్యాంగాన్ని రూపొందించుకుని బహుళత్వ, సమ్మిళిత భారతదేశ నిర్మాణాన్ని లక్ష్యంగా ఔదలదాల్చింది. దేశ పాలనా వ్యవహారాలు మత ప్రమేయం లేకుండా జరిగేందుకు తొలి ప్రధాని నెహ్రూ సుస్థిర పునాదులు వేశారు. అయితే మతాన్ని రాజ్య వ్యవహారాలతో మిళితం చేసిన మార్గాన్ని అనుసరించిన పాకిస్థాన్‌కు భారత్ ఇప్పుడు ఆ విషయంలో చేరువవుతోంది! మెజారిటీవాద ధోరణి ప్రస్తుత పాలకపక్షం వ్యవహారాలలో స్పష్టంగా కనిపిస్తోంది. గత మూడు సార్వత్రక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరఫున లోక్‌సభకు ఎన్నికైన 800 మందికి పైగా ప్రజా ప్రతినిధులలో ముస్లిం మతస్థులు ఒక్కరూ లేరు! నరేంద్ర మోదీ, అమిత్ షాల నాయకత్వంలో బీజేపీ హిందూ ఓటు బ్యాంకును సృష్టించుకోవడంలో చాలావరకు సఫలమయింది. హిందూ ఓటర్ల మద్దతు ఆధారంగా తరచూ ఎన్నికలలో విజయాలు సాధిస్తోంది. హిందువులకే ప్రథమ ప్రాధాన్యమిచ్చే రాజకీయాల అజెండా కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ పదే పదే అధికారాన్ని కైవసం చేసుకునేందుకు తోడ్పడుతుండడంతో సంఘ్ పరివార్ భారతీయ సమాజంలో తన ప్రభావ ప్రాబల్యాలనూ ఇతోధికంగా పెంపొందించుకుంటోంది. ఈ క్రమంలో భారతీయ ముస్లింలను (అప్పుడప్పుడూ భారతీయ క్రైస్తవులను కూడా) పలు విధాలా వేధింపులకు గురిచేస్తోంది. ఆ మైనారిటీ మతస్థుల పట్ల విద్వేషాన్ని ప్రోత్సహిస్తోంది. ముస్లింలు ఒకప్పుడు కేంద్ర కేబినెట్‌లో ప్రధాన మంత్రిత్వ శాఖలకు సారథ్యం వహించారు. దౌత్య శ్రేణులకు, గూఢచార వర్గాలకు నాయకత్వం వహించారు. భారత ప్రధాన న్యాయమూర్తులుగా దేశ న్యాయపాలనను నిర్దేశించారు. భారత వాయుసేనకు అధినేతలుగా ఉన్నారు. ఇటీవలి కాలంలో అంటే 2014కు పూర్వం నరేంద్ర మోదీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో రెండు నగరాలు పార్లమెంటులో తమ ప్రతినిధులుగా ముస్లింలను ఎన్నుకున్నాయి. మరి ఇప్పుడో? మన ప్రజా జీవితంలో ప్రముఖ స్థానాలలో ఉన్నవారిలో ఒక్క ముస్లిం కూడా లేడు. కాయ కష్టంతో బతికే ముస్లింలను నిత్యం అనేక విధాలుగా అవమానిస్తున్నారు. ముస్లింల భారతీయ పౌరసత్వాన్ని ప్రశ్నిస్తున్నారు వారి దేశభక్తిని శంకిస్తున్నారు. వారిని లక్ష్యంగా చేసుకుని హింసాకాండకు పాల్పడుతున్నారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని మూకదాడులు చేస్తున్నారు. న్యాయవిరుద్ధంగా ముస్లింల గృహాలను కూల్చివేస్తున్నారు. లౌకికవాద, బహుళత్వ, సమ్మిళిత ప్రజాస్వామ్యమే భారత్ భావన హృదయం. అయితే పాకిస్థాన్‌కు పునాది అయిన మత జాతీయవాదం ప్రాతిపదికను ప్రాథమికంగా ప్రతిబింబించే ఆధిపత్యవాద రాజ్యంగా భారత్‌ను రూపొందించేందుకు బీజేపీ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయి. జాతి జీవనంలోని వివిధ రంగాలలో ఇది ప్రతీకాత్మకంగాను, ఆచరణాత్మకంగాను కనిపిస్తోంది. పాలకపక్షం మాటలు, చేతలు ఆ లక్ష్య పరిపూర్తిని మరింత త్వరితం చేసేవిగా ఉన్నాయి. హిందూ మెజారిటీవాదం మే 2014 నుంచే ప్రారంభం కాలేదు. దానికి సుదీర్ఘ చరిత్ర ఉన్నది. 19వ శతాబ్దిలో హిందూ మిషనరీ సొసైటీల కార్యకలాపాలు, 20వ శతాబ్దిలో హిందూ మహాసభ రాజకీయాలు, 1925లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భావం ఆ చరిత్రలో భాగాలే. రాజ్య వ్యవహారాలలో మత ప్రమేయం లేకుండా ఉండేందుకు నెహ్రూ నిరంతరం అప్రమత్తంగా ఉండేవారు. అయితే ఆయన మనవడు రాజీవ్‌గాంధీ షా బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఉత్పన్నమైన సంక్లిష్ట రాజకీయ పరిస్థితులలో అనుసరించిన విధానాలు హిందూత్వ శక్తుల ప్రభావశీలత పెరుగుదలకు ఆలంబన అయ్యాయి. పాలనా వ్యవహారాలను మత ప్రాతిపదికన నడపడంతో ముస్లిం మత తీవ్రవాదుల కంటే హిందూ మత తీవ్రవాదులు ఎక్కువగా లబ్ధి పొందారు. రాజీవ్ ప్రభుత్వం అయోధ్యలోని వివాదాస్పద బాబ్రీ మసీదు తాళాలు తెరవడంతో ఆ మసీదును కూల్చివేసి దాని స్థానంలో రామాలయాన్ని నిర్మించేందుకు సంఘ్ పరివార్ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించింది. 1984 సార్వత్రక ఎన్నికలలో కేవలం రెండే రెండు స్థానాలలో గెలిచిన బీజేపీ దశాబ్దంన్నర కాలంలో దేశంలో అగ్రగామి జాతీయ రాజకీయ పక్షంగా ఆవిర్భవించింది. బీజేపీ ప్రథమ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి పాలనా శైలిలో మెజారిటీవాద ప్రేరణలు ఉండేవి కావు. ఆయన పార్టీ అనేక సంకీర్ణ భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేయవలసి ఉండడంతో ఆయన సంయమనంతో వ్యవహరించేవారు. సార్వత్రక ఎన్నికలలో వరుసగా రెండుసార్లు మంచి మెజారిటీతో విజయం సాధించిన బీజేపీ రెండో ప్రధానమంత్రి, మూడోసారి సాధారణ మెజారిటీని సాధించుకోలేక పోయినప్పటికీ పాలనా వ్యవహారాలలో 'హిందువులకే ప్రథమ ప్రాధాన్యం అజెండా'ను అమలుపరుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రథమ కుటుంబంలోని ప్రస్తుత తరం నాయకుల కంటే బీజేపీ అగ్రనాయక ద్వయం నరేంద్రమోదీ, అమిత్ షాలే మరింతగా సైద్ధాంతిక నిబద్ధులు. అంతేకాదు, అధికారాన్ని గెలుచుకోవడం పైన, గెలుచుకున్న అధికారాన్ని నిలబెట్టుకోవడం పైన కాంగ్రెస్ నేతల కంటే వీరే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. మోదీ--షా ద్వయంతో పోలిస్తే రాజకీయాలలో రాహుల్, ప్రియాంకల ఆసక్తి, నిమగ్నత అస్థిరమైనది, అవ్యవస్థితమైనది. కాంగ్రెస్ కృశించి, క్షీణించిపోతుండగా, సంఘ్ పరివార్ ప్రభావ ప్రాబల్యాలు క్రమంగా పెరిగాయి, మరింతగా బలీయమవుతూ విస్తరిస్తున్నాయి. భారతదేశ నడుస్తున్న చరిత్రలో సువ్యక్తమవుతున్నది 'నాగరికతా పునరుజ్జీవనమే' నని హిందూ మితవాద సైద్ధాంతికులు తరచూ పెద్ద పెట్టున వాదిస్తున్నారు. ఈ వాదనలో ఇసుమంత సత్యం కూడా లేదు. భారతీయ కళలు, సంగీతం లేదా తాత్త్విక చింతనా ధోరణులు మహోన్నతమైనవి. వాటిని సమకాలీన ప్రపంచ సమస్యల పరిష్కారానికి వాటిని మరింత ఉపయుక్తంగా చేసే విషయంలో సంఘ్ పరివార్‌కు ఎటువంటి శ్రద్ధ లేదు. వారి శ్రద్ధాసక్తులు వేరే విషయాలలో ఉన్నాయి. హిందువులు కాని ఇతర భారతీయులు, ముఖ్యంగా ముస్లింల కంటే హిందువులే సమస్త జీవన రంగాలలోను అన్ని విధాల ఆధిక్యులు అన్న విషయాన్ని పదే పదే ప్రకటించడంపైన మాత్రమే శ్రద్ధ చూపుతున్నారు. నిజానికి మనం ఇప్పుడు చూస్తున్నది నాగరికతా పునరుజ్జీవనం కాదు. హిందూత్వ అజెండా ప్రేరేపిత కార్యాచరణే. నడుస్తున్న కాలంలో, మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈ 2026లో భారత్ ఒక హిందూ పాకిస్థాన్‌గా ప్రభవించే సూచనలు సర్వత్రా కనిపిస్తున్నాయి. ఈ పరిణామాన్ని నివారించడం సాధ్యమవుతుందా? లౌకిక, మతపరమైనది కాని రాజ్యవ్యవస్థ భవిష్యత్తులో భద్రంగా వర్ధిల్లుతుందా? సమాధానాలు చెప్పడం అసాధ్యమైన ప్రశ్నలివి. అయితే ఇతర దేశాల అనుభవాలను పరిశీలించినప్పుడు మత విశ్వాసాలను రాజ్య వ్యవహారాలతో మిళితం చేయడమనేది ఎక్కడా సత్ఫలితాలనివ్వలేదని స్పష్టమవుతుంది. పాకిస్థాన్ తన అస్తిత్వానికి ఇస్లాంను కేంద్రంగా చేసుకున్నది. ఇది ఆ దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజాస్వామ్య పాలనా పురోగతికి తీవ్ర విఘాతం కలిగిస్తోంది. లౌకికవాద ఆదర్శాలు పునాదిగా ప్రభవించిన బంగ్లాదేశ్ ఆ ఆదర్శాలను త్యజించింది. ఫలితంగా సంక్షోభం పాలై పలు విధాలా నష్టపోతోంది. ఒక అభివృద్ధి చెందిన దేశంగా వర్ధిల్లేందుకు ఆవశ్యకమైన ఆర్థిక, సాంస్కృతిక వనరులు ఇరాన్‌కు ఉన్నాయి. అయితే 1979లో మత ఛాందసవాద అయతొల్లాలు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు వమ్మయిపోయాయి.

## తరచూ బీర్ తాగుతున్నారా..? ఎన్ని అనర్థాలు సంభవిస్తాయో తెలుసా..?



వీకెండ్ వచ్చిందంటే చాలు యువత ఎక్కువగా బీర్ తాగుతూ వీకెండ్ వైబ్స్‌ను ఎంజాయ్ చేస్తూ ఉంటారు. బీర్ తాగడం సరదగా ఉన్నప్పటికీ ఇది మన ఆరోగ్యానికి గణనీయమైన హానిని కలిగిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చాలా మంది బీరే కదా అని తేలికగా తీసుకుంటూ ఉంటారు. కానీ బీర్ లో కూడా ఆల్కహాల్ ఉంటుంది. ఇది మన ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. బీర్ తాగడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. ఎముకలు బలహీనంగా తయారవుతాయి. 35 సంవత్సరాలు దాటిన తరువాత ఎముకల సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మహిళలు బీర్ తాగడం వల్ల హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలు తలెత్తుతాయి. నెలసరి సమస్యలు రావడం, మానసికపరమైన సమస్యలు రావడం జరుగుతుంది. పురుషులు బీర్ తాగడం వల్ల వారిలో ఛాతి పెరుగుతుంది. టెస్టోస్టెరాన్ స్థాయిలు తగ్గి ఈస్ట్రోజన్ స్థాయిలు పెరుగుతాయి. అంతే కాకుండా శరీరం శక్తి, పనితీరుతో పాటు ఆత్మవిశ్వాసం కూడా తగ్గుతుంది. బీర్ తాగడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య కూడా తలెత్తుతుంది. చాలా మంది బీర్ తాగుతూ ఎంజాయ్ చేస్తున్నామని భావిస్తూ ఉంటారు. కానీ బీర్ వల్ల మన ఆరోగ్యానికి కలిగే హాని గురించి ఎవరూ ఆలోచించరు అని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా బీర్ తాగడం వల్ల మూత్రవిసర్జన పెరుగుతుంది. దీంతో శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతుంది. తలతిరగడం, తలనొప్పి, అలసట వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. బీర్ లో ఉండే ఆల్కహాల్ పేగులో ఉండే పొరలను చికాకుకు గురి చేస్తుంది. గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు అధికం అవుతాయి. ఆమ్లత్వం పెరగడంతో పాటు పొట్టలో పుండ్లు కూడా ఏర్పడతాయి. బీర్‌ను అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. దీర్ఘకాలం పాటు బీర్ తాగడం వల్ల సిర్రోసిస్, ఫ్యాటీ లివర్, ఆల్కహాలిక్ హెపటైటిస్ వంటి కాలేయ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. కాలక్రమేణా మెదడు పనితీరు కూడా దెబ్బతింటుంది. అభిజ్ఞా పనితీరు క్షీణించడం, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. బీర్ తాగడం వల్ల గుండె ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుంది. గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వస్తాయి. కనుక బీర్‌ను తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు. బీర్ తాగే అలవాటును ఒక్కసారిగా మానేయలేని వారు ఈ అలవాటును క్రమంగా తగ్గించుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. బీర్ వంటి ఆల్కహాల్ కలిగిన పానీయాలను ఆరు నెలల పాటు తీసుకోకపోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంలో పెద్ద మార్పులను చూడవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు. బీర్‌ను మానేయడం వల్ల మనం అనేక ఆరోగ్యప్రయోజనాలను పొందవచ్చని మొత్తం శరీర ఆరోగ్యం మెరుగుపడుతుందని వారు చెబుతున్నారు.

మీడియా టుడే

సోమవారం, మార్చి 9, 2026



# దర్శకుల సంఘం అధ్యక్షుడిగా వీఎన్ ఆదిత్య



తెలుగు సినీదర్శకుల సంఘం ఎన్నికలు ఆదివారం హైదరాబాద్‌లో జరిగాయి. వీఎన్ ఆదిత్య, సాయిరాజేష్ ప్యానల్, వీరశంకర్ ప్యానల్, మద్దినేని రమేష్, కస్తూరి శ్రీనివాస్ ప్యానల్ ఈ ఎన్నికల్లో తలపడగా.. వీఎన్ ఆదిత్య ప్యానల్ ఘన విజయాన్ని సాధించింది. నూతన అధ్యక్షుడిగా వీఎన్ ఆదిత్య ఎంపికయ్యారు.

వి.సముద్ర, జర్నలిస్ట్ ప్రభు, ఎస్వీ భాస్కర్‌రెడ్డి ఉపాధ్యక్షులుగా ఎంపిక కాగా, ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల రామారావు, కోశాధికారిగా దర్శకుడు సాయిరాజేష్ ఎన్నికయ్యారు. ఫలితాల అనంతరం నూతన అధ్యక్షుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ 'దర్శకుల సంఘం అధ్యక్షునిగా నన్ను ఎంచుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు. మా ప్యానల్‌లో 18మంది పోటీ చేస్తే, 16మంది గెలవడం ఆనందంగా ఉంది. చేసిన వాగ్దానాలన్నింటినీ అమలు చేస్తాం. అసోసియేషన్ సభ్యుల అరోగ్య భద్రతే ఈ నూతన కమిటీ ప్రధాన కర్తవ్యం' అని చెప్పారు. ఎన్నికైన అభ్యర్థులను పలువురు సినీ ప్రముఖులు అభినందించారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగుతుంది.

## సల్మాన్‌ఖాన్‌కి జోడీగా?

దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'చీదీఖ 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు.
దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదలకానుంది.

# తను నమ్మేది తుపాకీని కాదు.. చట్టాన్ని..



సంయుక్త మీనన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న హీరోయిన్ ఓరియెంటెడ్ యాక్షన్ డ్రామా 'ది బ్లాక్ గోల్డ్'. యోగేష్ కెఎంసి దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ అధినేత రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశలో ఉంది. చివరి షెడ్యూల్‌ని త్వరలో ప్రారంభించనున్నారు. ఈ సమ్మర్‌లోనే సినిమా విడుదల కానుంది. ఆదివారం మహిళాదినోత్సవం సందర్భంగా ఈ సినిమా నుంచి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ప్రమాదకరమైన ఓ మైనింగ్ ప్రాంతం మధ్యలో ముఖంపై దుమ్ము, శరీరంపై గాయాలతో రైఫిల్‌ని పట్టుకొని ఉన్న సంయుక్తని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. కథలోని కఠిన పరిస్థితులను ప్రతిబింబించేలా ఈ పోస్టర్‌ని మేకర్స్ డిజైన్ చేశారు. **She believes in the law, not the Gun!** అనే ఆసక్తికరమైన ట్యాగ్ కథపై క్యూరియాసిటీని పెంచుతున్నది. ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో మురళీశర్మ, రావురమేశ్, నాజర్, మనీష్ వాధ్వా, రాంకీ, రవీంద్ర విజయ్, అడుకాలం నరేన్, బీవీఎస్ రవి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కథ, మాటలు: యోగేష్ కేఎంసీ, ప్రసాద్‌నాయుడు, కెమెరా: ఎ.వసంత్, సంగీతం: సామ్ సిఎస్

## మ్యాడ్ దర్శకునితో తెలుగు సినిమా?

తెలుగువారికి బాగా చేరువైన హీరో కార్తీ. అందుకే తెలుగు రాష్ట్రాల్లో ఆయన సినిమా అంటే మంచి గిరాకి. ఇప్పటికే 'ఊపిరి'తో నేరుగా తెలుగులో ఓ సారి నటించారు కార్తి. ఇప్పుడు రెండోసారి నటించేందుకు సిద్ధమవుతున్నారు. 'మ్యాడ్' ఫ్రాంచైజీ దర్శకుడు కల్యాణ్‌శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారని తెలుస్తున్నది. ఇటీవలే కార్తీకి కల్యాణ్‌శంకర్ కథ వినిపించారట. కార్తీకి కూడా కథ బాగా నచ్చిందట. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తారని వినికిడి. ఇదిలావుంటే.. గతంలో హీరో రవితేజకు కల్యాణ్‌శంకర్ ఓ కథ వినిపించారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు. ఇప్పుడు కార్తీకి వినిపించింది కూడా అదే కథ అని ఇన్‌సైడ్ టాక్. వందకోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా నిర్మిస్తారట.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103